వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

గురువారం 24 నవంబర్ 2022

కేపీ ఉల్లి పంటను పరిశీలించిన ఉద్యానవనశాఖాధికారులు

దువ్వూరు, నవంబరు 23, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు సాగు చేసిన కేపీ ఉల్లి పంటను ఉద్యానవనశాఖ జిల్లా అధికారి మైకేల్‌రాజు బుధవారం పరిశీలించారు. మండలంలోని చిన్నసింగనపల్లె, మదిరేపల్లె, నీలాపురం తదితర గ్రామాల్లో సిబ్బందితో కలిసి పర్యటించారు. వర్షాలతో వాతావరణంలో తేమ శాతం పెరగడంతో ఉల్లికి వివిధ రకాల తెగుళ్లు వచ్చాయని ప్రస్తుతం ఆకుమచ్చ, తామర పురుగు ఎక్కువగా ఉందన్నారు. తెగుళ్లు సోకిన ఉల్లిలో సస్యరక్షణ చేపట్టాలన్నారు. కేపీ ఉల్లి పంటలో రసం పీల్చే తామర పురుగు ఎక్కువగా ఉందని దీని నివారణకు డెలిగేట్ ప్రిసోనిల్ అనే మందులు తగు మోతాదులో పిచికారి చేయాలన్నారు. అలాగే ఇతర తెగుళ్లకు కూడా పలు మందులు సూచించారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు ఉద్యానవన శాఖాధికారి రామకృష్ణ, గంగా ఈశ్వరి, రైతులు పాల్గొన్నారు.

ఆధార్ బయోమెట్రిక్ లాక్‌చేసుకోండి -జిల్లా ఎస్పీ

రాయచోటి.నవంబర్ 23 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో ప్రజలు తమ ఆధార్‌కార్డులను బయోమెట్రిక్ లాక్ చేసి మీ వ్యక్తిగత సమాచారాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు కోరారు. బుదవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నకిలీ బయోమెట్రిక్స్ ద్వారా ఖాతాలో నగదు మాయం చేస్తున్నారని ఇలాంటి నేరగాళ్ల నుంచి బయటపడటానికి ఆధార్ బయోమెట్రిక్ లాక్ చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఎట్టి పరిస్తితులలోను మీ ఆదార్ వివరాలను తెలియని వ్యక్తులకు పంచుకోవద్దన్నారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో ఆధార్‌కార్డు మోసాలు భారీగా పెరిగిపోతున్నాయన్నారు. సైబర్‌మోసగాళ్లు బ్యాంక్ ఖాతాలకు లింక్ చేయబడిన మీ ఆధార్ వివరాలను వేలి ముద్రలను రూపొందించి వాటిని ఉపయోగించి మీ ఖాతాలలోని నగదును ఖాజేస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఇది మోజ్యం లేకుండానే జరుగుతుందన్నారు. మీకు వ్యతిరేఖంగా మీ బయోమెట్రిక్‌లను మరియు ఐరిస్ వేలిముద్రలను ఎవరు ఉపయోగించలేరని ఆయన తెలిపారు.

ఎస్సీ, ఎస్టీలపై వివక్షతను రూపుమాపేందుకు కలిసికట్టుగా కృషి చేయండి

కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం

కడప, నవంబర్ 23 ప్రభాతవార్త :

ఎస్సీ, ఎస్టీలపై వివక్షతను రూపుమాపేందుకు కలిసికట్టుగా కృషి చేయాలని కలెక్టర్ విజయ్ రామరాజు అధి కారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కార్యాల యంలో ని స్పందన హాల్‌లో కలెక్టర్ విజయ్ రామరాజు అధ్య క్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి విజి లెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ, ఎస్పీ అన్బు రాజన్,మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్,డి.ఆర్.ఓ గంగాధర్ గౌడ్,శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా,సోషల్ వెల్ఫేర్ జేడీ జయ ప్రకాష్ పాల్గొన్నారు.ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలపై అత్యా చారాలు జరిగినప్పుడు వెంటనే ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. అలాంటి కేసులలో బాధి తులకు పరిహారం అందించేందుకు సంబంధిత అధికారులు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే వారికి సంబంధించిన భూసమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిస్కరించాలన్నారు పేర్కొన్నారు. అలాగే నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అత్యాచా రాలు నిరోధించేందుకు అందరూ కృషి చేయాలన్నారు.క్రమం తప్పకుండా సివిల్ రైట్స్ డేని నిర్వహిస్తామని ఈ సందర్భంగాతెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ హాస్టల్స్ లో పోలీసుల సహకారంతో ప్రతిరోజు సాయంత్రం విద్యార్థుల పై పర్యవేక్షణ ఉంటుం దన్నారు.అలాగే పోక్సో చట్టం పైన అవగాహన సదస్సులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓల వెంకట రమణ,జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాసులు,డీఎస్పీ శివారెడ్డి, ఇతర డిఎస్పీలలు, డిపిఓ ప్రభాకర్ రెడ్డి, డ్వామా పిడి యదు భూషన్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈ.డి వెంకట సుబ్బయ్య ,వివిధ శాఖల ఉన్నతాదిరులు, సామజిక సంక్షేమ శాఖ అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

ఆకస్మికంగా గ్రామ సచివాలయం తనిఖీ

- ప్రజలకు మెరుగైన సేవలు సచివాలయం వ్యవస్థ ద్వారా అందించడం
- ఇళ్ల నిర్మాణాలు బీఎల్ స్టేజీలో ఉన్నవి ఆర్‌సీ స్టేజీకి తీసుకురండి
- సచివాలయ సిబ్బందికి ఆదేశించిన జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్

పీలేరు, నవంబరు 23ప్రభాతవార్తః

సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిచాలని సచి వాలయ సిబ్బందికి కలెక్టర్ గిరీషా పీయస్ ఆదేశించారు. బుధవారం పీలేరు మం డలం రేగల్లు,బాలంవారిపల్లె గ్రామ సచివాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈసందర్భంగా సచివాలయ సిబ్బంది హాజరు పట్టిక, ఉద్యోగుల మూవ్ మెంటు రిజిస్టర్ , సంక్షేమపథకాల కేలండర్, ఎస్ఎల్ఏ గడువులోగా ప్రజా సమ స్యల పరిష్కార చర్యల నివేదిక, అమ్మఒడి, విద్యాదీవెన, వసతిదీవెన, జగనన్న చేదోడు, కాపునేస్తం, నేతన్న నేస్తం, ఆరోగ్యశ్రీ, వైఎస్సార్ బీమా, తదితర పథ కాలు నోటీసు బోర్డులో ఉంచిన అర్హుల, అనర్హుల జాబితాలను తదితర వాటిని కలెక్టర్ పరిశీలించారు. అందులో భాగంగా సచివాలయ పరిధిలో ఎంతమందికి ఇల్లు మంజూరైయ్యాయి. ఏఏ దశలలో ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి వంటి వివరాలను సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇంకా ప్రారం భం కాని ఇళ్లు అన్ని పునాధి స్థాయికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. బీఎల్ స్టేజీలో ఉన్నవి ఆర్‌సీ స్టేజీకి తీసుకురావాలన్నారు. గర్భిణీ మహిళలకు అందించాల్సిన పౌష్టికాహారం రక్తహీనత, న్యుటేషన్ తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొని గర్భిణీ మహిళలకు రెగులర్‌గా హెల్త్ చెకప్ చేయాలని ఏఎన్ఎమ్‌లకు ఆదేశించారు. మహిళా పోలీసులు తమ పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పర్యవేక్షిస్తూ బరువు తక్కువగా ఉండటం ఎత్తు పెరగకపోవడం ఉండే పిల్లలపై ప్రత్యేక దష్టిపెట్టాలన్నారు. రికార్డులన్నీకూడా పక్కాగా ఉండటంతో కలెక్టర్ సంతప్తి వ్యక్తం చేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్టు విధానాన్ని బాగా అమలు చేయాలని వైద్యులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పరిధిలో ప్రభుత్వ సేవల కోసం దరఖాస్తు చేసుకున్నవారికి త్వరితంగా సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సేవలు సులభతరంగా అందించే దిశగా సిబ్బంది పనిచేయాలన్నారు. ప్రజలకు జాప్యం లేకుండా సేవలను పారదర్శకంగా అందించాలన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను ఇంటి వద్దనే అందించేందుకు ఎచివాలయ వ్యవస్థ అనేతి చాలా కీలకమన్నారు. సచివాలయ ఉద్యోగులు అంతా సక్రమంగా విధులు నిర్వ హించాలన్నారు జిల్లా కలెక్టర్ వెంట పీలేరు తహశీల్దారు రవి, ఇతరశాఖల అధికారులు, సచివాలయ సిబ ంది పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలోనే మైనార్టీలకు పెద్దపీట

- అభద్రతా భావంతో చంద్రబాబు లాస్ట్ చాన్స్ అంటున్నారు
- డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

కడప వైద్య విభాగం, నవంబరు 23, ప్రభాతవార్త:

వైసీపీ ప్రభుత్వం మైనార్టీలకు పెద్ద పీట వేసిందని, సీఎం జగన్‌పై అక్కసుతో ప్రతిపక్షాలు రాద్దాం చేస్తున్నాయని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా అన్నారు. బుధవారం వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు అభద్రతా భావంతో చంద్రబాబు లాస్ట్ చాన్స్ అని ప్రజలను అడుక్కుంటున్నారని అన్నారు. కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మైనార్టీలపై చంద్రబాబు ఆయన బ్యాచ్ దొంగ ప్రేమ చూపిస్తుంటే బాధగా ఉందన్నారు. ఏళ్లలో చంద్రబాబు హయాంలో మైనార్టీలకు ఏం చేశారో, ఏం ఇచ్చారో తెలపాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసిన ఏకైక నా యకుడు సీఎం జగన్ మాత్రమే అని చెప్పారు. మైనార్టీల సంక్షేమం కోసం రూ.20వేల కోట్లు వెచ్చించిన ఘనత మా ప్రభుత్వానిదన్నారు. 2500 కోట్ల రూపాయలు మాత్రమే గత చంద్రబాబు హయాంలో మైనార్టీల కోసం వెచ్చించారన్నారు. మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం హజ్ యాత్రకు వెళ్లే పేద వారికి ఆర్థిక సాయం అందిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో హజ్ యాత్రికులకు ఆర్థిక సహాయం అందించిన మొట్టమొదటి రాష్ట్రం మన రాష్ట్రం. జెరూసలేం వెళ్తున్న క్రిస్టియన్ సోదరులకు సైతం ఆర్థిక సహాయం అందించినట్లు చెప్పారు. ఇస్లామిక్ వ్యవస్థ స్థాపిస్తామని వైఎస్.జగన్ మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. ఇచ్చిన హామీల్లో 98% నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం తమదే అని స్పష్టం చేశారు.

రహదారే లేదు పనులెలా చేయాలి?

జగనన్న కాలనీలో పునాదులు దాటని నిర్మాణాలు

బద్వేలు రూరల్, నవంబరు 23 ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్మాత్మకంగా తీసుకువచ్చిన జగనన్న కాలనీలలలో ఇళ్ల నిర్మాణానికి ప్రజలు వెనకడుగు వేయడం జరుగుతోంది. వివ రాలలోకి వెళితే ఇక్కడ సరైన వసతులు లేనందున కనీసం సరైన రోడ్డు సౌకర్యం లేక, విద్యుత్ సౌకర్యం లేక, నీటి సౌకర్యం లేక తిప్పలపై ఇచ్చినటువంటి పలు జగనన్న కాలనీలలో బేస్‌మట్టాలకే పరిమితమయ్యాయి తప్ప పూర్తి స్థాయిలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం లేదు. ప్రభుత్వం నిర్మించి ఇస్తామన్న ఇళ్లు కూడా నామ మాత్రంగానే సాగుతుండడం శోచనీయం. ప్రభుత్వం మాత్రం ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలు ఇస్తుంటే ఇక్కడ మాత్రం సరైన వసతులు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని తెలుపుతున్నారు. దానికి తోడు వర్షాల కారణంగా వేసిన కాంక్రీట్ కూడా వర్షంపాలవుతుందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా సదరు అధికారులు స్పందించి జగనన్న కాలనీలలో రోడ్లు, నీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

జగనన్న కాలనీలో పునాదులు దాటని నిర్మాణాలు :

జగనన్న కాలనీలలో లక్షలు విలువ చేసే విలువైన పేదల ఇళ్ళ నిర్మాణాలు పలుచోట్ల కాలం గడిచిపోతున్నా గృహాలు మాత్రం కంటికి కానరావడం లేదు. జగనన్న కాలనీలు కాదు, ఊర్లని పలు పత్రికల్లో ప్రచారాలే తప్ప జరిగిన దాఖ లాలు శూన్యంగానే ఉన్నాయని చెప్పవచ్చు. కొంత మేరకు స్థానికంగా వసతులు లేకపోవడం కారణమైతే, మరి కొంత మేరకు వాలంటీరు వ్యవస్థ నత్తనడకన నడ వడమే కారణంగా కనపడుతుంది. సచివాలయ సిబ్బంది మాత్రం ఇదిగో వస్తుం ది, అదిగో వస్తుందంటూ లబ్ధిదారులను సచివాలయాల చుట్టూ తిప్పుకుంటుం డటం గమనార్హం. ఇదిలా ఉంటే ఉన్న ఒకటిన్నర సంవత్సరంలో జగనన్న కాలనీలు ఊర్లుగా మారేనా అని పలువురిలో చర్చనీయాంశంగా మారింది.

ఒక కేసు పెడితే పది కేసులు పెడతా - ఇక సమరమే

-మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి

రాయచోటి.నవంబర్ 23 ప్రభాతవార్త

వైసిపి నాయకులు తమపై ఒక కేసు పెడితే పది కేసులు పెడతా ఇక సమరమే జరుగుతుందని ఇలాంటి కేసులకు భయపడే ప్రసక్తే లేదని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజి ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్ రెడ్డి అన్నారు. రాయచోటి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుదవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ నాకు ఎలాంటి సంబందంలేని విషయంలో నాపై ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కేసు నమోదు చేయడం నన్ను బెదిరించాలని చూడటం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. మేము రాజకీయాలు ఇంత నీచంగా ఎప్పుడు చేయాలేదన్నారు. ఇరువర్గాల భూ సమస్యల విషయమై తాను సద్దిచెప్పడానికి అక్కడికి వెళ్లానే తప్ప అక్కడ ఏ ఒక్కరిని కులాల మతాల పేరుతో దూషించిన సంఘటన ఏమి లేవన్నారు. వారు తీసిన వీడియోలే సాక్ష్యమన్నారు. ఆ వీడియోలో ఉన్న ఏ ఒక్కరినైనా విచారించండి. అసలు విషయం బయటపడుతుందన్నారు. గతంలో మద్దిరేవులలో ఒక కుటుంబంపై అగ్రవర్ణాల వారుదాడి చేస్తే ఆ దాడి గురైన వ్యక్తులు ఎస్సీ యాక్ట్ కేసు నమోదు చేశారు. ఆ కేసు రాజీ చేసుకోవడానికి తన పై ప్రస్తుతం వైసిపి నాయకులు ఎస్సీ, ఎస్టీ యాక్ట్ నమోదు చేస్తే తాను భయపడి రాజీకి వస్తామని ఉద్దేశ్యంతో తనపై నమోదు చేయించారని ఆయన పేర్కొన్నారు. పోలీస్ ఉన్నతాధికారులు లోతుగా దర్యాప్తు చేస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వీడియోల ఆధారంగా తాను ఏ ఒక్కరిని కులం పేరుతో దూషించలేదని అలా జరిగి ఉంటే తలదించుకుని క్షమాపణ చెప్పేదానికి సిద్ధమన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల నాయకులు తమకు ఫోన్ చేసి ఇది చాలా తప్పుడు కేసు ఇలా చేయడం అన్యాయని అనేక మంది ఫోన్‌ల ద్వారా తనకు తెలిపారన్నారు. అధికారులు రాజకీయాలకు కొంతమేరకే తలొగ్గాలని కాని పూర్తిగా లొంగిపోవడం సమంజసం కాదన్నారు. ఆ ప్రాంతంలో నా భూములు ఏమి లేవన్నారు. 15 సంవత్సరాల కిందట కొంత మంది రైతులు భూములును తాము లీజ్‌కు తీసుకుని కంకర మిషన్ ఏర్పాటు చేసి ప్రస్తుతం ఆ మిషన్ కూడా లేదన్నారు. తమ పై తప్పుడు కేసు బనాయించడంతో ఎస్సీ, ఎస్టీ నాయకులు జిల్లా కలెక్టర్ ఎస్పీని కలిసి వినతి పత్రాలు ఇవ్వడం తెలుగుదేశం పార్టీ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తనకు సంఘీభావంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం వారందరికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడిపి కార్యదర్శి గాజుల ఖాదర్‌బాష, వతన్ నిస్సార్, బాబుల్‌రెడ్డి, రమణారెడ్డి, సత్యానందరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, చంద్రమౌళీ, క్రిష్ణ, టీడిపి కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థి మృతదేహంతో కళాశాల గేటు వద్ద నిరసన

కళాశాల గేటు వద్ద మృతదేహంతో తల్లిదండ్రులు, బంధువులు, వారితో మాట్లాడుతున్న అధికారులు.

బ్రహ్మంగారి మఠం, నవంబరు 23 ప్రభాతవార్త :

మండలంలోని అంబేద్కర్ గురుకులం కళాశాలకు చెందిన ఇంటర్మీడియేట్ విద్యార్థి అర్శ దీక్షిత్ ఆదివారం అదృశ్యమై మంగళవారం కలసపాడు మండలం తెల్లపాడు వద్ద ఆ విద్యార్థి మృతదేహం లభ్యమైన సంఘటన విధితమే. తదుపరి పోస్టుమార్టం అనంతరం బుధవారం స్థానిక అంబేద్కర్ గురుకుల కళాశాల గేటు వద్దకు మృతదేహంతో వచ్చిన తల్లిదండ్రులు, వివిధ ప్రజా సంఘాలు నిరసనకు దిగడంతో కళాశాలలో డిసిఓ సుకన్య, మైదుకూరు సీఐ నరేంద్రా రెడ్డి, ఎస్ఐ విద్యా సాగర్, కళాశాల సిబ్బంది ద్వారా జరిగిన చర్చలలో మృతుని కుటుంబానికి ఉద్యోగం ప్రకటించడంతో బాధితులు, ప్రజా సంఘాలు నిరసన విరమించారు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం 15 వేల రూపాయలు నగదు అందజేశారు. అలాగే ప్రభుత్వం నుండి రానున్న అన్ని సౌకర్యాలను విద్యార్థి కుటుంబానికి అందేలా చూస్తామన్నారు. అంతకు ముందు గురుకుల కళాశాలకు చెందిన ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్, తెలుగు అధ్యాపకులను జిల్లా సెక్రటరి ద్వారా విధుల నుండి తొలగించినట్లు తెలిసింది. అంతకు ముందు ట్రైనీ ఆర్డీవో శ్రీనివాస రాజు, సీఐ, ఎస్ఐ, ఇన్‌ఛార్జ్ తహసీల్దారు రమేష్ రెడ్డి కళాశాలకు చెందిన సిబ్బందితో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో సమావేశం ఏర్పాటుచేసి విద్యార్థులు వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను రహస్యంగా ఒక తెల్ల కాగితంపై రాసి ఇవ్వాలని అధికారులు కోరడం జరిగింది. దీనిపై అక్కడే స్పందించిన విద్యార్థులు ఇంత వరకూ ఇంటర్ విద్య పాఠ్య పుస్తకాలు అందలేదని, 67 మంది విద్యార్థులకుగాను రెండు మరుగుదొడ్లు, నాలుగు బాత్ రూములు మాత్రమే ఉన్నాయని ఆ చీటీలలో విద్యార్థులు అధికారులకు రాసి ఇవ్వడం జరిగింది. దీనిపై స్పందించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళుతామని తెలిపారు.

మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 23ప్రభాతవార్త:

బండి నర్వ దేవాలయ ప్రాంతంలో బుధవారం బండి నర్వ దేవాలయ గోశాల కమిటీ అధ్యక్షులు పంగా గురివిరెడ్డి, ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, మార్కెట్ యార్డు ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి, బద్వేల్ మున్సిపల్ ఛైర్మెన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డిల చేతుల మీదుగా 200 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఖాళీ స్థలాల్లో, రోడ్డు పక్కన మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తద్వారా పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. మార్కెట్ యార్డు మాజీ ఛైర్మెన్ కల్లూరు రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి 13 ఎకరాల స్థలాన్ని బండి నరువ దేవాలయాల కమిటీకి ఏర్పాటుకు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ఈ సందర్భంగా బండి నరవ దేవాలయాల కమిటీ అధ్యక్షులు పంగా గురివిరెడ్డి ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డికి పుష్పగుచ్చాన్ని అందజేశారు. కృష్ణంపల్లె రాఘురాంరెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లయ్య, సిద్దు రామసుబ్బారెడ్డి, రుద్రవరం శ్రీనివాసులు, కల్లూరు రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి రమణారెడ్డి, పెద్ద ఎత్తున బండి నరవ, కార్యకర్తలు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పాలధరలను పెంచిన అమూల్

-జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్

రాయచోటి.నవంబర్ 23 ప్రభాతవార్త

ప్రభుత్వం పాడి రైతుల శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న పాల వెల్లువ పథకంలో భాగంగా అమూల్ దా ్వరా నేటి నుంచి జిల్లాలో సేకరిస్తున్న పాలకు ధరను పెంచ డం జరిగిందని, పాడి రైతులకు ఇదొక శుభవార్త అని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు కైరా (అమూల్) కూడా పాల ధరను పెంచడానికి తన అంగీకారం ప్రకటించిందన్నారు. ఆవు మరియు గేదె పాలకు నాణ్యతా ప్రాధపదికన హ్యాండ్లింగ్ చార్జీలు కూడా సవరించడం జరిగిందన్నారు. ఇందులో ఆవు మరియు గేదె లకు కిలో మొత్తం ఘనపదార్థాలు 7.90 లు నుంచి 9.50 రూపాయలుగా సవరించబడిందన్నారు.

రైతులుకు పాల ధరలు :

ఆవు పాల కొవ్వు 3.5 మరియు ఎస్ఎన్ఎఫ్ 8.5 మునిపటి లీటర్ ధర 30.50 ఉండగా సవరించిన రేటు 32.13 గా పెరిగింది. మొత్తంగా లీటర్‌కు 1.63 గా ఉంది. గేదె పాలు కొవ్వు 6.0 మరియు ఎస్ఎన్ఎఫ్ 9.0 మునుపటి ధర లీటర్‌కు 42.50 ఉంగా దానిని సవరించి 44.97 గా పెంచి లీటర్‌పై రూ. 2.47 పెంచింది. కావునా పాడి రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

కడప నగర అభివృద్ధికి సహకరించండి

ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష



కడప కార్పొరేషన్, నవంబరు 23, ప్రభాతవార్త:

కడప నగర అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమవంతు సహకారం అందించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజద్ బాషా పిలుపునిచ్చారు. బుధవారం ఉప ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు కడప నగరపాలక సంస్థ నందు ప్రతిష్టాతకముగా చేపట్టిన 03- రోడ్ల విస్తరణ లో భాగముగా గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు మైనారిటీ శాఖా మంత్రి వర్యులు శ్రీ యస్.బి. అంజాద్ భాషా వారు గోకుల్ లాడ్జి నుండి అన్నమయ్య కూడలి మధ్యలో ఉన్న డోర్ నెం . 21/390 , 392 , 393 , లలో గల 721.00 చదరపు అడుగుల తమ స్థలమునకు 100 % టి.డి.యార్ . బాండ్ తీసుకొనుటకు అంగీకరణ పత్రాన్ని మున్సిపల్ కమీషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ కు అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ సురేష్ బాబు, మున్సిపల్ కమీషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ ఉప ముఖ్యమంత్రి ని అభినందించారు. రోడ్ విస్తరణకు మిగిలిన భవన యజమాను లు కూడా టి.డి.యార్ . బాండ్ తీసుకొని కడప అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని, నగరపాలక సంస్థ వారికి సహకరించాలని ఆయన కోరారు.

రాష్ట్రాన్ని జగన్ అధోగతి పాలు చేశారు

- సమస్యల పరిష్కారానికి ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం
- దేశం ఎమ్మెల్సీ బీటెక్ రవి

వార్త IVవ పేజీలో

దీక్షా కేంద్రం కోసం దాల్మియా భారత్ ఫౌండేషన్ ఒప్పందం

- ఏపీలోని కడపలో నైపుణ్య శిక్షణ కేంద్రం
- ఏటా 360 మంది యువతకు జీవనోపాధి

వార్త IVవ పేజీలో

ముఖ్యమంత్రి పర్యటన మూడుసార్లు వాయిదా

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పర్యటన మదనపల్లెలో ముచ్చటగా మూడుసార్లు వాయిదా పడింది. మొదటగా సెప్టెంబ్ 18న సిఎం చేనేతనేస్తం ప్రారంభించేందకు సభాప్రాంగణాన్ని అధికారులు పరిశీలించారు. నాల్గోవ విడత విద్యాదీవన పథకాన్ని ప్రారంభించేందుకు ఈనెల 23న మదనపల్లెలో సిఎం పర్యటన ఖరారు కాగా, తిరిగి వాయిదా పడి 25కు మార్చుకొన్నారు. మళ్ళీ పర్య టన వర్షం కారణంగా వాయిదాపడి ఈ పర్యటనను ఈనెల 29లేదా 30వ తేదికి మార్చడంతో ముచ్చటగా మూడుసార్లు సిఎం పర్యటన వాయిదా పడిందని పలు వురు చర్చించుకొంటూ నిరాశకు గురయ్యారు.

గుంటూరు సీఐపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

జమ్మలమడుగు, నవంబరు 23, ప్రభాతవార్త:

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగపై చేయి చేసుకున్న గుంటూరు జిల్లా నగరపాలెం సీఐ హేమంత్‌బాబుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జమ్మలమడుగు మాదిగ దండోరా నాయ కులు డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత జంగాల మునిస్వామి ఆధ్వ ర్యంలో బుధవారం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి జమ్మలమడుగు ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జంగాల మునిస్వామి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రజా సంఘాల నాయకులకు ఇవ్వాల్సిన కనీస గౌరవం కూడా పోలీసులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. సమస్యలపై పోరాడే నాయకులను పట్టించుకోకుండా నియంతృత్వ ధోరణితో పాలన సాగి స్తున్నారని వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలోని ఏ ఒక్క మాదిగ కూడా వైఎస్ఆర్‌కు ఓటు వేయడని జగన్‌మోహన్‌రెడ్డి గమనించాలని ఆయన హితవు పలికారు. కార్య క్రమంలో వెంకట సుబ్బయ్య, పాపోడు, సుబ్బయ్య, రాజశేఖర్, హరికృష్ణ, హుసేన్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరులో విజ్ఞాన ప్రదర్శనలు

పెద్దతిప్ప సముద్రం, నవంబర్ 23, ప్రభాతవార్త

పిటిఎం మండలం కందుకూరు గ్రామంలోని జడ్పీ హైస్కూల్ లో ఘనంగా విజ్ఞాన శాస్త్రీయ ప్రదర్శనలు విద్యార్థులచే నిర్వహించారు. 22- 23 సంవత్సరానికి సంబంధించి బుధవారం హైస్కూల్ విద్యా ర్థులు ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థుల చేత సైన్స్ ఫైర్ విజ్ఞాన శాస్త్రీయ ప్రదర్శనల కార్యక్రమంలో దాదాపు 55 మంది విద్యార్థులు పాల్గొన్నారు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞాన శాస్త్రీయ ప్రదర్శనాల ద్వారా విద్యార్థుల ప్రదర్శనల భాగంలో వాతావరణం కాలుష్యం ధరణ. ఔషధం మొగ్గల ధరణ సేంద్రియ వ్యవసాయం. నీటి విద్యుత్. సంబంధించిన విజ్ఞాన శాస్త్రీయ ప్రదర్శనల ప్రయోగాలతో అవగాహన కల్పించా మన్నారు. ఈ విజ్ఞాన శాస్త్రీయ ప్రదర్శనలో మంచి ప్రతిభ కన బరిచిన ఇందులో తేజస్విని జ్యోతి. జొన్నల ఎంజెల్స్. బుడ్డా హన్సిక. బొండ్రే. రెడ్డి తాహిర్. అనే విద్యార్థులకు న్యాయం నిర్ణయతులు ఎన్నిక చేశారని వారు తెలిపారు. కార్య క్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ బుడ్డాబాబు. ఉపాధ్యాయుని. ఉపాధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

పెద్దతిప్ప సముద్రం, నవంబర్ 23, ప్రభాతవార్త

మండల కేంద్రమైన పిటిఎంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం ప్రజాప్రతినిధులు కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు అంద జేశారు మండలంలోని గ్రామ పంచా యతీలో గల కుమ్మర వాండ్ల పల్లెకు చెందిన కుమ్మరవాండ్ల శంకర అనే వ్యక్తికి 60,000 రూపాయల చెక్ రూపంలో ప్రజా ప్రతినిధులు అందజేశారు. స్థానిక ఎంపీపీ జి.మహమ్మద్ మాట్లాడుతూ ఎవరికైనా ప్రమాదాలు కానీ లేక అనా రోగ్యంగా బారిన పడి గురై వివిధ ప్రవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది పేద మధ్యతరగతి ప్రజలుఆర్థికంగా ఆదుకునే విధంగా ఈ సీఎం రిలీఫ్ ఫండ్ చాలా వరకు ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో జడ్పి టిసి శివన్న. స్థానిక సర్పంచ్ తమక శంకర్. ఎంపీడీవో గిరిధర్ రెడ్డి. మడుమూరు సర్పంచ్ భాస్కర్ నాయుడు. రాపూరి వాండ్లపల్లి సర్పంచ్ శ్రీదేవి రామకృష్ణ. మాజీ సర్పంచ్ మల్లెల వెంకట. ఎంపీటీసీ కార్యం చంద్ర. వైసీపీ నాయకులు సాదిక్ భాషా. బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నరసింహాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు నవంబర్ 23, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు నియో జక వర్గంలోని నరసింహాపురం గ్రామంలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరును, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తూ అనేక సంక్షేమ పథకాల ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో నగదు జమ చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు.ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా తేదీల వారీగా నగదును జమ చేసిన ముఖ్యమంత్రి దేశ చరిత్రలో లేరన్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు కామిశెట్టి బాబు , మార్కెట్ యార్డు కమిటీ వైస్ చైర్మన్ బండిఆత్మకూరు సుధాకర్ రెడ్డి, స్థానిక వైసీపీ నాయకులు రమేష్, ఆంజనేయులు, నాగరాజు, రవి, సుబ్బరాయుడు, శంకరా పురం నాగమునిరడ్డి , ఎంపిటిసి ఉమ్మడి శెట్టి లక్ష్మీదేవి వైసిపి నాయకులు గంజి కుంట శివారెడ్డి, బండారు సూర్యనారాయణ పాల్గొన్నారు.

సిబ్బంది నిర్లక్ష్యంతోనే విద్యార్థి ప్రాణాలు గాల్లోకి...

చాపాడు నవంబర్ 23, ప్రభాతవార్త

బ్రహ్మంగారిమఠం అంబేద్కర్ గురు కుల కళాశాలలోని ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ చదువుతున్న హర్ష దీక్షిత్ అనే విద్యార్థి కళాశాల సమీపంలోని తెలుగు గంగ కాలవలో పడి మృతి చెంద డం కళాశాల సిబ్బంది నిర్లక్ష్యమేనని ఏపీ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం విద్యార్థి స్వగ్రామమైన చాపాడు మండలంలోని తప్పెట ఒబాయ పల్లె గ్రామంలో విద్యార్థి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు నెలలు ముం దు అదే కళాశాల ఇద్దరు విద్యార్థులు అదే కాలువలో పడి మృతి చెందిన సంఘటన మరువక ముందే హర్ష దీక్షిత్ మృతితో ముగ్గురు విద్యార్థుల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయన్నారు. కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించడంతోపాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. చనిపోయిన విద్యార్థి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థి మృతికి కారణమైన సిబ్బందిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలన్నారు ఈయన వెంట చర్మ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగభూషణం మాదిగ. రాష్ట్ర కార్య దర్శి బిఎన్ కరుణా మాదిగ. వెంకటనారాయణ మాదిగ తదితరులు ఉన్నారు.

చిన్నారి క్యాన్సర్ చికిత్సకు ఆర్థిక సాయం

ప్రొద్దుటూరు నవంబర్ 23, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని మీనాపురం గ్రామానికి చెందిన కీర్తన అనే చిన్నారి గడ్డం క్రింది భాగాన ఉన్న ఎముకకు క్యాన్సర్ సోకి ప్రాణాపాయంలో ఉందని తెలుసుకున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చిన్నారి శస్త్ర చికిత్సకు సుమారు 5 లక్షల ఆర్థిక సహాయం అందించి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన మట్లాడుతూ మీనాపురం గ్రామానికి చెందిన మల్లికార్జున మునిలక్షల కుమార్తె కీర్తనకు మూడు సంవత్సరాల క్రితం నుండి గడ్డం కింద ఎముకకు క్యాన్సర్ సూకడంతో గడ్డం చుట్టుపక్కల వాపు వచ్చిందన్నారు. నాలుగు రోజుల క్రితం చిన్నారి తల్లిదండ్రులు తన దగ్గరికి వచ్చి తమ కూతురు ప్రాణాపాయం నుండి కాపాడాలని కోరారు అన్నారు వైద్యులతో చిన్నారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను తెలిపి ఆరు లక్షలకు చికిత్స చేసేలాగా ఒప్పించామన్నారు తల్లిదండ్రులు పెట్టే ఖర్చు మినహా మిగిలిన డబ్బును తాను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేద కుటుంబాలకు అవసరమైనప్పుడు ఆర్థిక సహాయం చేయడంలోనే తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ధన వంతులు పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించి ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటలో కలుపు నివారణ మందుపిచికారి మినుము పంటకు నష్టం

రాజుపాళెం,నవంబరు23,ప్రభాతవార్త.

పంట లేత చిగుర్లు దెబ్బతిన్న దృశ్యం

మండల పరిదిలోని వెంగళాయపల్లె గ్రామా నికి చెందిన చౌరెడ్డి అనే రైతు మినుము పంటలో కలుపు నివారణ మందు పిచికారి చేయగా కలు పునివారణతో పాటు తన పంటకు నష్టం వాటిల్లి నదని, మందులు అమ్మిన దుకాణం దారుడు, మార్కెటింగ్ చేసిన కంపెని ప్రతి నిధి, వ్యవసాయశాఖ అధికారుల చుట్టూ తిరుగుతూ పంటను పరిశీలించి న్యా యం చేయాలని ఆందోళన చెందుతున్న ఓ సంఘటన వెలుగులోకి వచ్చినది. ఆరైతు తెలిపిన విషయం ఏమనగా తాను సాగుచేసిన మినుము పంటలో కలుపు నివారణకు మండల కేంద్రంలోని ఓదుకాణంలో కలుపునివారణకు మందును కొనుగోలు చేసి పిచికారి చేయగా మినుము పంట లేతచిగురులు దెబ్బతిన్న వని, పంట మంచిఎదుగుదల, పూతపూయు సమయంలో ఇలా జరిగినదని ఆశించిన విధంగా పైరు ఉంటుందోలేదోనని ఆయన ఆవేదనను తెలియజేస్తూ మండల వ్యవసాయశాఖ అధికారికి పిర్యాదు చేసినట్లు,పంటశాస్త్రవేత్త ద్వారా పంటను పరిశీలిస్తామని ఏ.ఓ తెలిపినట్లు తెలిపారు.కలుపు నివారణకు మందును పిచికారి చేస్తే పంటకేనష్టం కల్గిందని ఆందోళన చెందుతున్నాడు రైతన్న..

బద్వేలు బాగ్ కన్వీనర్ ఎంపిక

బద్వేలు రూరల్, నవంబరు 23 ప్రభాతవార్త :

అఖిల భారత విద్యా పరిషత్ (ఏబివిపి) ఆధ్వర్యంలో రాయచోటిలో ఈ నెల 19, 20 తేదీలలో జరిగిన కడప విభాగ్ సమావేశంలో బద్వేలు బాగ్ కన్వీనర్‌గా చంద్రాను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చంద్రా మాట్లాడుతూ నా పై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత ఇచ్చినందుకు గాను జిల్లా శాఖకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. 2019 నుండి ఏబివిపిలో పనిచేస్తూ గతంలో కళాశాల ప్రెసిడెంట్‌గా నగర కార్యదర్శిగా బాధ్యతాయుతంగా పనిచేయడం జరిగిందని, నేడు రాయచోటిలో జరిగిన కడప విభాగ్ సమావేశంలో బద్వేలు బాగ్ కన్వీనర్‌గా బాధ్యతలు ఇవ్వడం మరింత బాధ్యత పెరిగిందన్నారు. బద్వేలులో ఉన్నటువంటి విద్యా రంగ సమస్యలపై ఉద్యమాలకు ఎల్లవేళలా

బీఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేయండి : ఎంపీడీవో

తంబళ్లపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో బీఎస్ ఎన్ఎల్ టవర్లు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ఎంపీడీవో ఆనంద్ కుమార్ బీఎస్ఎన్ఎల్ అధికారులను కోరా రు. బుధవారం ఆయన కార్యాలయంలో బీఎస్ఎన్ఎల్‌ను ఎస్‌డీఈ సుధాకర్‌రెడ్డి, జేఈ బాలంకాల్‌తో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఇప్పటికే కోటకొండ, కోసువారిపల్లె, కుక్క రాజుపల్లి, మర్రిమాకులపల్లిలో బీఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటుకు చర్యలు ముమ్మ రం చేశామని భూ సేకరణ సైతం పూర్తి చేసి త్వరలో టవర్లు బిగిస్తా మన్నారు. మండలంలోని మారుమూల పంచాయతీ బాలిరెడ్డిగారిపల్లి పరిసరాల్లో బీఎస్ ఎన్ఎల్ టవర్ నిర్మిస్తే అధికారులతో పాటు ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుం దని ఎంపీడీవో కోరగా వారు వెంటనే స్పందించి ఈ సమస్య పరిష్కా రానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బీఎస్ఎన్ఎల్ టవర్ల నిర్మాణానికి తన వంతు సహ కారం అందిస్తానని ఎంపీడీవోకు హామీ ఇచ్చారు. సమీక్షలో సీనియర్ అసిస్టెంట్ బాలకృష్ణ నాయక్, జూనియర్ అసిస్టెంట్ నందకుమార్ పాల్గొన్నారు.

భావన టౌన్‌షిప్‌పై నిరాధార ఆరోపణలు తగదు

కడప వైద్య విభాగం, నవంబరు 23, ప్రభాతవార్త:

గతంలో బుద్ధ, భావన టౌన్‌షిప్ మీద పూర్తి ఆధారాలతో సమాచారం ఇవ్వ డం జరిగిందని, మా సంస్థపై నిరాధార మైన ఆరోపణలు చేసి మాకు ఆటం కాలు కలిగించడం తగదని బుద్ధ, భావన టౌన్ షిప్ మేనేజింగ్ పార్టనర్ గుమ్మా రాజేం ద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమా వేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్సీపీ నాయకుడు రవిశంకర్‌రెడ్డిని తన అక్రమాలను భరించలేక సీపీఐ బయ టకు తరిమివేసిందన్నారు. అలాంటి బెదిరింపు ధోరణిలకు పాల్పడే రవిశంకర్ రెడ్డి టీడీపీ రాష్ట్ర నాయకుడు తన మద్దతు తెలుపడం తన స్థాయిని తగ్గించు కోవడం హాస్యాస్పదమన్నారు. రవిశంకర్‌రెడ్డి కమ్యూ నిస్టు పార్టీ పేరు చెప్పుకొని అక్రమాస్తులు, పెద్ద మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ డబ్బులు ఇవ్వని వారిపై ఇలా రాద్దాంతాలు చేస్తున్నారని ఆరోపించారు. మాపై ఎటువంటి ఆధా రాలు లేకుండా నిరాధార ఆరోపణలు చేయడం దారుణ మన్నారు. రిటైర్డ్ జడ్జీతో విచారణకు మేము సిద్ధమని సవాల్ విసిరారు. ఇప్పటికైనా నిరాధార ఆరో పణ లు మానుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఏపీ సాంఘిక సంక్షేమ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్, వైసీపీ ఎస్సీ సెల్ నాయకులు మాతంగి సుబ్బ రాయుడు, అట్లూరు సుబ్బరాయుడు పాల్గొన్నారు.

తెదేపా పాలనలోనే అధిక అప్పులు

కడప కార్పొరేషన్, నవంబరు 23, ప్రభాతవార్త:

సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని వైసీపీ జిల్లా యువజన ప్రధాన కార్య దర్శి మునిశేఖర్ రెడ్డి కొనియాడారు. బుధవారం కడపలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ అప్పు లు అధికంగా చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వంపై టీడీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. వాస్తవానికి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో చేర్చింది గత బాబు ప్రభుత్వమే అని విమర్శించారు. ఏపీ మొత్తం అప్పులు రూ.3,98,903 కోట్లు, టీడీపీ దిగిపోయేసరికి రూ.2,70, 451 కోట్లు రుణ భారం అయిందన్నారు. వైసీపీ ఈ మూడేళ్ల పాలనలో కేవలం రూ.1.28 లక్షల కోట్లు అప్పు మాత్రమే చేసినట్లు చెప్పారు. 10లక్షల కోట్లు అని తెదేపా నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు ఉన్న రాష్ట్రాల్లో తమిళనాడు, ఉత్తరప్రదేశ్ మొదటి రెండు వరుసల్లో ఉన్నాయని ఆర్‌బీఐ నివేదిక ప్రతిపక్ష నాయకులకు కనబడడం లేదన్నారు. ఏపీని శ్రీలంకతో పోల్చడం మానుకోవాలన్నారు.

పిచ్చి కుక్క వీరంగం...ఐదుగురికి గాయాలు

10 రోజులలో 40 కేసులు నమోదు

బద్వేలు అర్బన్, నవంబరు 23 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ పరిధిలోని నాలుగు రోడ్ల కూడలిలో బుధవారం పిచ్చికుక్క వీరంగం సృష్టించి పలువురిపై దాడికి పాల్పడిన సంఘటన చోటుచేసుకుంది. నాలుగు రోడ్ల కూడలిలోని సిటీ మ్యాన్ టైలర్ శ్రీనివాసులురెడ్డి అనే వ్యక్తి రోడ్డుపై నడుచుకుంటూ షాపు వద్దకు వెళుతుండగా పిచ్చికుక్క కరిచింది. ఇప్పటి వరకు పలువురు కుక్కకాటుకు సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య చికిత్సలు పొందారు.

వీరికి చికిత్స అందించిన డా॥ నిఖిల్ మాట్లాడుతూ ఎక్కడైనా అనుకోకుండా పిచ్చికుక్క కరిచిన వెంటనే నిర్లక్ష్యం వహిం చకుండా సంబంధించిన ప్రభుత్వ ఆసుపత్రిలో గాయాలను శుభ్రం చేయించుకొని వైద్య పరీక్షలు చేయించు కోవడం వలన ప్రమాదం నుండి కాపాడు కోవచ్చన్నారు. పిచ్చికుక్క కాటుకు గురై నిర్లక్ష్యం వహించి సొంత వైద్య చేను కోవడం వలన ప్రమాదానికి గురై రేబిస్ వ్యాధి సోకే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇటీవల కుక్క కాటుకు గురైన సుమారు 20మందికి పైగా వైద్య పరీక్షలు చేయించి వారికి ప్రమా దం లేకుండా చేయడం జరిగిందన్నారు. 10రోజులుగా పిచ్చికాటుకు గురైన 40 కేసులు వచ్చాయన్నారు.

నేడు గడప గడపకు మన ప్రభుత్వం

జమ్మలమడుగు, నవంబరు 23, ప్రభాతవార్త:

మండలంలోని గూడెంచెరువు గ్రామంలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైసీపీ నాయకులు ఒక ప్రకటనలో తెలి పారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పాల్గొని ప్రజల సమస్యలు తెలుసు కుంటారని ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరుగు తుందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కోట్ల సంపాదనలో ఇసుక మాఫియా

మామూళ్ల మత్తులో అధికారులు

జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి

కమలాపురం, నవంబర్ 23 ప్రభాతవార్త :

రెవెన్యూ అధికారులు నిద్రమత్తులో, మామూళ్ల మత్తులో తూగుతుండగా సం దులో సడేమియా అంటూ ఇసుక మాఫియా కోట్లలో ఇసుక అక్రమముగా తరలిస్తు న్న విషయం పై అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా పలితం లేకపోవడంతో, టీడీపీ జిల్లా తెలుగుయువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి స్పందన ద్వారా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో కదిలిన యంత్రాంగం..విధిలేని పరిస్థితుల్లో తాత్కాలికంగా ఇసుక క్వారీ మూసివేశారు. అక్కడికి వెళ్ళిన మీడియా ప్రతినిధుల సమక్షంలో టిడిపి యువత అధ్యక్షుడు పుత్తా ఎల్లారెడ్డి, టిడిపి మండల రైతు అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డిలు సరిహద్దులు తెలుపమని అధికారులను అడుగగా - బిక్క మొహ లు వేసిన సరిహద్దులు తెలియని తహసీల్దార్, సర్వేయర్స్,మండల రెవెన్యూ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్న వారి పనితీరుకు నిదర్శనం కాగా , సర్వే చేయుటకు తమవెంట తీసుకువచ్చిన శాటిలైట్ రోవర్ పరికరం ప్రభుత్వం రీఛార్జ్ చేయక పనిచేయడం లేదంటూ కుంటి సాకులుచెప్పి చేతులెత్తేసి అక్కడినుంచి ఉడా యించిన అధికారులు, పలుమార్లు పై అధికారులతో, క్వారీ నిర్వాహకులతో అక్కడ జరుగుతున్న తతంగం అంతా ఫోన్ ద్వారా చేరవేస్తూ రావడం గమనార్హం. అధికారులు పొంతన లేని సమాధానాలు చెప్పడంతో టీడీపీ నాయకులు అక్కడకి వచ్చిన స్థానికులు అధికారుల పనితీరుపై విమర్శలు చేశారు.

పంజం శంకర్‌రెడ్డి సేవలు మరువరానివి

ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల

రైల్వేకోడూరు, నవంబరు 23

ప్రభాతవార్త

పంజం, శంకర్‌రెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపి మిథున్‌రెడ్డి, కొరముట్ల, వైసిపి నాయకులు

పంజం శంకర్‌రెడ్డి సేవలు మరు వరానివని రాజంపేట పార్లమెంట్ స భ్యులు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. బుధవారం రైల్వేకోడూరు మండలంలో ని అనంతరాజుపేట పంచాయతి తూర్పుపల్లె గ్రామం నందు ఇటీవల పంజం సుకుమార్‌రెడ్డి తండ్రి మృతిచెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో బుధ వారం పెద్దకర్మ కార్యక్రమానికి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర నైపుణ్యా భివృద్ధి ఛైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం శంకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి వారు మాట్లాడుతూ మాజీ విఎఒ శంకర్‌రెడ్డి మంచి మృధుస్వభావి అని, వృత్తిపట్ల చక్కటి నేర్పరితనం, మంచి తనానికి మారుపేరుగా శంకర్‌రెడ్డి కొనియాడారని వారు అన్నారు. ఆయన మృతి అత్యంత బాధాకరమైన విషయమని, ఆయన కుమారులు పంజం వేణుగోపా ల్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా రైతు సలహామండలి ఛైర్మన్ సుకుమార్‌రెడ్డిలకు అం డగా ఉంటామని, అన్నివిధాల వారికి సహకారాలు అందిస్తామని ఎంపి మిథు న్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమానికి రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన కన్వీ నర్‌లు ముద్దా బాబుల్‌రెడ్డి, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, కిశోర్‌రెడ్డి, రైల్వేకోడూరు వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, తోట శివసాయి, మార్కెట్‌కమిటి ఛైర్మన్ ముద్ద లూరు సుబ్బరామరాజు, విపిఆర్ కండ్రిక సొసైటి ప్రెసిడెంట్ సుదర్శన్‌రాజు, చొప్పా రమణారెడ్డి, దార్ల రామనాథంతో పాటు రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన వైసిపి నేతలు, సర్పంచ్‌లు నాయిని హరికిష్ణారెడ్డి, దొమ్మరాజు సుబ్రమణ్యంరాజు, గోపి, దార్ల చంద్రశేఖర్, యజ్ఞం చంద్రశేఖర్, బిసి మానట రింగ్ సభ్యులు బత్తల సుబ్రమణ్యం, గునిశెట్టి ప్రశాంతి, రమేష్, వడ్డి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు జిల్లా ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ అమీర్

నందలూరు, నవంబరు 23 ప్రభాతవార్త

ఎన్నికైన అభ్యర్థికి నియామక పత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

నందలూరు మండలానికి చెందిన వైఎస్ఆర్‌సిపి జిల్లా మైనార్టీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్‌కు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించబడ్డ అన్నమ య్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన ట్లు, జిల్లా ఛైర్మన్‌గా షేక్ కరిముల్లాను నియమించడం జరిగిందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. వారికి రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, కోడూరు శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైఎస్ ఆర్‌సిపి పార్టీ మైనార్టీలకు ప్రాధాన్యత కల్పిస్తున్నారని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నడివీధి సుధాకర్, మండల కోఆప్షన్ సభ్యులు కలిముల్లాఖాన్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూ అక్రమ నిర్మాణాలను అడ్డుకున్న సిపిఎం

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్

23ప్రభాతవార్త:

స్థానిక పోరుమామిళ్ళ టౌన్ రంగస ముద్రం పంచాయతీ పరిధిలోని 1271/5 సర్వే నెంబర్‌లో హోటల్ గుర్రయ్య తన బినామీ జనాన్ని తీసుకొచ్చి పేదలు నివరించే జిబి కాలనీలోని నిరుపేదల స్థలా లను ఆక్రమణ చేయడం దుర్మార్గమని సిపిఎం పార్టీ పోరుమామిళ్ళ మండల కార్యదర్శి భైరప్రసాద్ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయాన్ని తీసుకెళ్లగా వెంటనే తహశీల్దార్ సంఘటన స్థలానికి రావడం జరిగిందన్నారు. పోరుమామిళ్ళ సర్వే నెంబర్ 1271/5లో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను సిపిఎం నాయకులు అడ్డుకో వడంతో పోరుమామిళ్ళ తహశీల్దార్ విజయకుమారి, విఆర్వో రామలక్ష్మమ్మ, సర్వే జానీ అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ప్రదేశాన్ని బుధవారం పరిశీలించారు. తహశీల్దార్ పేదల పక్షాన నిలబడి నివాసం ఉంటున్నటువంటి పేదలకు, ఇల్లులేని వారికి, స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని వారికి పట్టాలు మంజూరు చేసి న్యాయం చేయనమని సిపిఎం నాయకులు కోరారు.

నాగుల గట్టుపల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

చక్రాయపేట, నవంబర్ 23ప్రభాతవార్త:

మండలంలో నాగులగట్టుపల్లె గ్రామంలో బుధవారం ఎంపి వైఎస్. అవినాష్‌రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని నవరత్నాలలో భాగంగా సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివ రించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్య కర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బోనమల వాసి కువైట్‌లో మృతి

చిన్నమండెం.నవంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని బోనమల గ్రామం కనకంటివారిపల్లెకు చెందిన దేరంగుల జయన్న కుమారుడు రెడ్డిశేఖర్ అనారోగ్యంతో కువైట్

సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం

తంబళ్లపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం కోటకొండ పంచాయతీ కస్పాకు చెందిన ఇరువురు మహిళలకు ముఖ్య మంత్రి జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సహకా రంతో ఆర్థిక సహాయం అం ందడంతో వారు బుధవారం ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉదయం సచివాలయం ముందు వైఎస్ఆర్ బీమా రూ.లక్ష ఉప్పు శారదకు, సీఎం సహాయ నిధి నుంచి ఆకుతోట జయమ్మకు రూ.36వేలు చెక్కులను సర్పంచ్ తాళ్ల అరుణా చంద్రశేఖర్, ఎంపీటీసీ కవితా పద్మనాభరెడ్డి, వైఎస్ఆర్ నాయకుడు కొక్కంటి భాస్కర్, వాటర్ షెడ్ ఛైర్మన్ మల్లికార్జునలు పంపిణీ చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ సీఎం జగన్, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి కుటుంబానికి జన్మజన్మలకు రుణ పడి ఉంటామని భావోద్వేగంతో చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి గాయత్రి, సచివాలయ ఉద్యోగులు, వైఎస్ఆర్, పెద్దిరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

విద్యార్థుల పాలిట కల్పవృక్షం నాడు-నేడు

తంబళ్లపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాఠశాలల అభివృద్ధికి నాడు-నేడు కార్య క్రమం విద్యార్థుల పాలిట కల్పవృక్షం గా నిలిచిందని ఇన్‌ఛార్జి ఏరియా కోఆర్డి నేటర్ గంగాధర్, ఎంఈవో త్యాగరాజు తెలి పారు. బుధవారం వారు కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం మాట్లాడుతూ మూడో విడత నాడు-నేడు పనులు వేగవంతం చేయడానికి కృషి చేస్తామని ఇందుకు పర్యవేక్షణ ఐకేపీ సభ్యులకు అప్పగించడం హర్షనీయ మన్నారు. ఇప్పటికే మండలంలో 2 విడతలుగా మారుమూల గ్రామాల్లోని పాఠ శాలలు, యూపీ స్కూళ్లు, హైస్కూళ్లతో పాటు అంగన్‌వాడీ భవనాలు నిర్మించిన నాడు- నేడు పనులు పూర్తయి కళకళలాడు తున్నట్లు చెప్పారు. 3వ విడత నాడు-నేడు సైతం విజయవంతంగా పూర్తి చేయడానికి సంబంధిత పాఠశాల కమిటీ ఛైర్మన్లు, సభ్యులు, ఉపాధ్యాయులు, సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది సహకారం అందించాలని కోరారు.

ఉపాధికి 700కు పైగా పనుల ఎంపిక

తంబళ్లపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలోని 19 పంచాయతీల్లో 2022-23 ఆర్థిక సంవత్స రా నికి ముందస్తు గ్రామ సభల ద్వారా 700కు పైగా ఉపాధి పనులను ఎంపిక చేసినట్లు ఏపీవో మాధవి, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రామన్నలు తెలిపారు. గత వారం రోజులుగా గ్రామ సభల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, కూలీలు సమక్షంలో గ్రామ సభ నిర్వహించి వారు ఎంచుకున్న ఉపాధి పనులను గుర్తించి ప్రతిపా దనలు ఉన్నతాధికారులను గుర్తించి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ జాబ్ కార్డు కలిగి ఉండేలా గ్రామ సభల్లో అవగాహన కల్పించామని స్థానికంగా ప్రతి కూలీకి పని కల్పించడమే లక్ష్యంగా పని చేయాలని టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచనలు ఇచ్చినట్లు చెప్పారు.

మదనపల్లెలో జడివాన

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త:

మదనపల్లెలో తుఫాన్ ప్రభావం కార ణంగా బుధవారం తెల్లవారుజాము నంచి నిరవధిక జడివాన పడింది. ఈ వర్షంలో స్థానికంగా ఉన్న ప్రజలు, వాహన దారు లు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చలితో కూడిన వర్షం పడడం వల్ల పిల్లలు, వృద్ధులు అనేక ఇబ్బందులు పడ్డారు. వర్షంలో పంట సాగులు సైతం దెబ్బతిన్నాయి. ముఖ్యంగా టమోటా బాగా దెబ్బతింది. టమోటా రైతులు తీవ్రంగా నష్టాలు పాలయ్యారు.

విరగ్గాసిన పనస

ఒక్కోచెట్టుకు వందకు పైగానే కాయలు

రామసముద్రం, నవంబర్ 23 ప్రభాతవార్త

రామసముద్రంనుండి చెంబకూరుకు వెళ్లే మార్గంలోని ఓ రైతు పొలంలో ఉన్న పసనచెట్టు కాయలను విరగ్గాసింది. చెట్టు మొదలునుంచి పైకొమ్మల వరకు గుత్తుల గుత్తులుగా కాయలను కాసింది. ఒక్కొచెట్టు వందకు పైగా కాసింది. మదనపల్లె-చెంబకూరు మార్గం పక్కనే ఈ చెట్టు ఉండడంతో ప్రయాణీకులకు కనువిందు చేస్తోంది. చెట్టునిండా కాయలు ఉండడంతో ప్రయాణీకులు అబ్బో పనసకాయలు ఏం విరగ్గాసిందంటూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. రైతుకు ఓ రకంగా ఈచెట్లు వల్ల ఆదాయమే.

తీపి వెనుక...చేదు...

మిఠాయిల తయారీలో నిషేధిత రసాయనాలు

కురబలకోట, నవంబర్ 23 ప్రభాతవార్త:

కురబలకోటలో రోడ్డుపక్కన, బండ్ల పైన మిఠాయిలు కలర్‌ఫుల్‌గా దర్శన మిస్తున్నాయి. పలు దుకాణాల్లో కష్టమర్ల కు కలర్‌ఫుల్ లైట్లతో స్వాగతం పలుకు తారు. కలర్‌ఫుల్‌గా నోరూరించే స్వీట్లు (మిఠాయిలు) దుకాణాలు పండుగలో సమయాల్లో అధికంగా దర్శనమిస్తు న్నా యి. ఇలాంటి వాటిని అతిగా తింటే అంతే సంగతులంటున్నారు వైద్యులు, పట్ట ణంలో నిత్యం మిఠాయిలు తయారు చేసే దుకాణల నిర్వహకులు ఏ మాత్రం ప్రమాణాలు పాటించకుండా సాసిరకం నూనెలను వాడుతూ, కాలం చెల్లిన ముడి పదార్థాలను వాగుతున్నట్లు సమా చారం. మనం రోడ్డు పక్క నుండి వెలుతుంటే అందంగా అలంకరించిన దుకాణాల్లోని మిఠాయిలు కళ్ళు మిరమిట్లు గొలపే లైట్ల వెలుతురులో నోరూరించేలా కనిపించే స్వీట్లను చూస్తే ఎంతటి వారైనా కొనా ల్సిందే. కంటికి ఆందంగా కనిపించినా, బర్త్‌డే పార్టీలు, వివాహాలు, ఇతర శుభ కార్యాలకు పిండివంటలు, స్వీట్లు, పాస్ట్రుపుడ్‌ల పైనే ఎక్కువుగా ఆధారపడు తున్నారు. వ్యాపారస్తులు వారి లాభాల కొరకు మెటానిల్‌రెడ్, మెటానిల్ ఎల్లో వంటి ప్రమాదకర రంగులు రసాయనాలను వాడుతూ, జనాల ప్రాణాలతో చెల గాటమాడుతున్నారు. పట్టణంలో పేరుపొందిన దుకానాల్లోనే పరిస్థితి ఇలా ఉంటే చిన్నా చితకా, సందుల్లో, బండ్లమీద వ్యాపారాలు చేసే మిక్చర్ దుకాణాల సంగతి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.

అఖండ నీలకంఠేశ్వరునికి ప్రత్యేకపూజలు

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త:

అన్నమయ్యజిల్లా మదనపల్లెలోని అనపగుట్టలో వెలిసిన శ్రీ అఖండ నీలకం ఠేశ్వరస్వామి దేవస్థానం లో కార్తీకమాసం సందర్భంగా ఉదయం నుంచి నిత్య రుద్రా భిషేకాలు జరిగాయి. కార్తీకమాస శివరాత్రి సందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషే కాలు ఆలయ అర్చ కులు కట్టా వెంకటబాల సుబ్రమణ్యం శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆల య కమిటీ ప్రముఖులు వెంకట రమణారెడ్డి, పుష్పనాథ్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, గుణభూషన్, చిన్నారెడ్డి, దామోదర్ రెడి , మోహన్‌రెడి , సాంబ శివారెడ్డి, బాల క్రిష్ణారెడ్డి, రమణ, రమేష్, ఒకటవ వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు, భక్తాదులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కలికిరి, నవంబర్ 23 ప్రభాతవార్త :

కలికిరి-కలకడ, రోడ్డు మార్గంలోని తూర్పుపల్లె బస్టాప్ వద్ద రోడ్డు ప్రమా దంలో గడికి చెందిన కెఎస్.గయోద్దిన్(47) మృతి చెందినట్లు ఏఎస్ఐ మదు సూదనాచారి తెలిపారు. ఏఎస్ఐ కథనం మేరకు గడికి చెందిన కెఎస్.గయో ద్దిన్ మంగళవారం రాత్రి ఇంటినుంచి కలికిరికితన ద్విచక్ర వాహనంలో బయలు దేరారు. తిరుగు ప్రయాణంలో వర్షం అధికంగా పడడంతో అదుపుతప్పి వాహనం నుంచి కిందపడి మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కసు నమో దు చేసినట్లు ఏఎస్ఐ తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

బిడ్డ అనారోగ్య లక్షణాలు గుర్తించే నైపుణ్యం తల్లులకు అవసరం

కలికిరి, నవంబర్ 23 ప్రభాతవార్త:

బిడ్డల అనారోగ్య లక్షణాలు గుర్తించే నైపుణ్యం ప్రతి తల్లికి ఎంతో అవసర మని అన్నమయ్యజిల్లా వ్యాధి నిరోదక టీకాల అధికారిణి డాక్టర్ ఉషశ్రీ అన్నారు. బుధ వారం మేడికుర్తి ఆరోగ్య కేంద్రం పరిధి లోని వైఎస్ఆర్ విలేజ్‌క్లినిక్‌లో జరుగుతున్న వ్యాది నిరోదక టీకాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిశువుల ఆరో గ్యంపై తల్లి తరచూ ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. ప్రస్తుత పరిస్తితుల్లో జ్వరం, జలుబు, నీరసం,శ్యాసపీల్చుకోవడం, వాంతులు చేసుకోవడం, అసాధారణ విరేచ నాలు అలాంటి లక్షణాలు ఉంటే వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు వెంటనే తమ సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రాలకు శిశువులను తీసుకెళ్ళి చికిత్సలు చేయిం చాలన్నారు. శిశువులకు నిర్దేశించిన సమయంలో టీకాలు వేయించాలని వైద్య సిబ్బదిని, ఆశాకార్యకర్తలను డిఐఒ ఆదేశించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యు కేటర్ మహమ్మద్‌రఫి, ఎంఎల్‌హెచ్‌పి పావని, ఏఎన్ఎం మాధవి, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అన్నమయ్యజిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా ఎస్ఎ.కరీముల్లా

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త:

అన్నమయ్యజిల్లా వక్ఫ్‌బోర్డు ఛైర్మన్‌గా ఎస్ఎ.కరీముల్లాను నియమిస్తూ రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ ఖాదర్‌బాషా నియమాక పత్రం అందజేశారు. రెండు రోజుల క్రితం జరిగిన రాష్ట్ర కార్యా లయంలో ఓ కార్య క్రమంలో రాష్ట్ర ఛైర్మన్ నుంచి ఉత్తర్వులను కరీముల్లా అందుకొన్నారు. ఈ సందర్భంగా కరీముల్లా మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా అవకాశం కల్పించిన రాష్ట్ర ఛైర్మన్ ఖాదర్‌బాషాకు, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి, ఎంపి మిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యేలు ద్వారకనాథ్‌రెడ్డి, నవాజ్‌బాషాలకు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా పలు వురు వైకాపా నాయకులు, కార్యకర్తలు కరీముల్లాకు శుభాకాంక్షలు తెలిపారు.

వైకాపా ఎమ్మెల్యేలకు చంద్రబాబును విమర్శించే స్థాయిలేదు

మదనపల్లె, నవంబర్ 23 ప్రభాతవార్త :

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు 14ఏళ్ళ సిఎంగా కొనసాగిన సమయంలో మచ్చలేని నాయకునిగా ఎదిగారని అలాంటి మా నాయకున్ని వైకాపా ఎమ్మెల్యేలు విమర్శించే స్థాయి లేదని టిడిపి నేత జయరామ్‌నాయుడు తెలిపారు. బుధవారం స్థానిక శివనగర్‌లోని ఆయన స్వగృహంలో విలేకర్లతో మాట్లాడుతూ 14ఏళ్ళు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఎక్కడ కూడా అవినీతికి తావివ్వకుండా పాలన సాగించారని, వైకాపా అధికారంలోకి వచ్చి మూడన్నరేళ్ళల్లో మద్యం, ఇసుక, గ్రానైట్ క్వారీలు, విద్యుత్ మీటర్ల కొనుగోలులో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారన్నారు. ఎంపి మిథున్‌రెడ్డి మూడేళ్ళగా గండికోట పైప్‌లైన్ వాటర్‌గ్రిడ్, జాతీయ రహదారులపై మాట్లాడుతున్న మాటలే తిరిగి చెబుతున్నారేకాని ఎక్కడ కూడ అభివృద్ధి కనపడలేదన్నారు. మదనపల్లె, తంబళ్ళపల్లెలు అభివృద్ధిని మరచిన నాయకులు కూడా చంద్రబాబు, లోకేష్ బాబులను విమర్శించే స్థాయి లేదని జయరామ్‌నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవుట్‌కమ్ బేసిడ్ ఎడ్యుకేషన్‌పై అవగాహన సదస్సు

కురబలకోట, నవంబర్ 23 ప్రభాతవార్త :

మిట్స్ కళాశాలలో బుధవారం అంత ర్గత నాణ్యత, ఆరీ ర్మసెల్ వారు అవుట్ కమ్ బేసిడ్ ఎడ్యుకేషన్‌పై అవ గాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భ గా వైస్‌ప్రిన్సిపాల్ రామనాథన్ మాట్లా డుతూ కరీకలూంలో ఓబిఈ, పిఈఒ, పిఒ, సిఒ, అటైన్‌మెంట్స్ రివిట్స్‌లో ఎలా రూపొందించుకోవాలో అధ్యాపకులకు వివరించారు. ఫలితాల ఆధారిత విద్యా నిర్దిష్ట లక్ష్యాలపై ఆదారపడిన విద్యా సిద్దాంతం అన్నారు. ఇది విద్యార్థి కేంద్రీకృత బోధనా వ్యూహమని తెలిపారు. విద్యార్తి కేంద్రీకృత బోధనా, అభ్యాసన పద్ధతి ఇందులోని లక్ష్యాలు, ఫలితాలు సాధించడానికి కోర్సు డిలవరి, మూల్యాంకనం, ప్రణాళికలు రూపొందిచడం జరుగుతు దన్నారు. విద్యార్థుల పని తీరును తెలుసు కోవడంపై దృష్టి పెడుతుందన్నారు. సదస్సులో అధ్యాప కులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంబులెన్సును ఢీకొన్న ప్రయివేటు బస్సు

వాల్మీకిపురం, నవంబరు 23 ప్రభాతవార్తః

ఓ వైపు వర్షం కురుసోత్తంది ఆపై జాతీయ రహదారిపై తారుజారుడుగా మారడంతో రెండు వాహనాలు ప్రమాదానికి కారణమైన సంఘటన బుధవారం వాల్మీకిపురం మండలంలో చోటుచేసుకుంది. వివరాలు ఏపీ03టీఏ 9091 నెంబరు గల ప్రయివేటు అంబులెన్సు బుధవారం ఉదయం 10.30 గంటలకు ఓపేషెంటును తీసుకుని తిరుపతికి వెళుతుండగా మార్గమద్యంలో వాల్మీకిపురం మండలంలోని టీఎం వ్యాలీ సమీపంలో రోడ్డు జారుతున్నట్లు అనిపించడంతో అంబులెన్సు డ్రైవరు వాహనాన్ని నిమ్మదించాడు. అదే సమయానికి మదనపల్లె నుంచి వేలూరుకు వెళుతున్న రాజా ట్రావెల్స్ ప్రయివేటు బస్సు ప్రమాదవశాత్తు అంబులెన్సు వెనుకవైపు ఢీకొంది. అంబులెన్సు వాహనం వెళ్లి సమీపంలో ని చెట్టు ను ఢీకొని అందులోని పేషెంటు గాయపడి పరిస్తితి విషమంగా మారడంతో అతన్ని మదనపల్లెకు తరలించారు. బస్సుకూడా అదుపుతప్పి మరో చెట్టును ఢీకొంది అందులో రాజు, సుబాషిణి, కిరణ్, చిన్నప్పలతో పాటు మరో పది మంఇ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న ఎస్సై బింధు మాధవి సిబ్బంది సంఘటనా స్థలానికిచేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రోడ్డుపై జేసీబీ సాయంతో రోడ్డుపై తారు జారకుండా చర్యలు తీసుకున్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాటుసారా తీసుకొస్తున్న ఇద్దరు మహిళలు అరెస్టు

కలకడ,నవంబరు 23 ప్రభాతవార్తః

నాటుసారా తీసుకొస్తున్న ఇద్దరు మహిళలను అరెస్టుచేసినట్లు ఎస్సై తిప్పేస్వామి తెలిపారు. పోలీసులు ఇచ్చి వివరాలు మండలంలోని బాలయ్యగారి పల్లె పంచాయతీ ఎర్రయ్యగారిపల్లె పంచాయతీ ఎర్రయ్యగారిపల్లె ఎస్టీ కాలనీకి చెందిన లేటు శంకరనాయక్ భార్య లీలావతి, నరసింహులునాయక్ భార్య సోనియాలు కలిసి అదే పంచాయతీకి చెందిన నాయనవారిపల్లె నుంచి నాటు సారా తరలిస్తున్నట్లుఎస్సైకు అందిన రహస్య సమాచారం మేరకు దాడులు నిర్వహించగా ఈదాడులలో ఇద్దరు మహిళలు వద్ద 20 లీటర్ల నాటుసారా తీసు కొస్తుండగా ఎస్టీ కాలనీ వద్ద కాపుకాచి ఇద్దరిని పట్టుకుని వారి వద్ద నుంచి నాటు సారా స్వాధీనం చేసుకుని వారిని అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచినట్లు ఎస్సై తెలిపారు. ఈదాడులలో పోలీసు సిబ్బంది శ్రీనివాసులు, విజయ్, కమల్ , ఖలీల్ తేజోవతి, గౌతవి పాల్గొన్నారు.

వైభవంగా సత్యసాయిబాబా జన్మదిన వేడుకలు

వాల్మీకిపురం, నవంబరు 23ప్రభాతవార్తః

బుధవారం భగవాన్ సత్య సాయిబాబా 97వ జన్మదిన వేడుక లను వాల్మీకి పురంలో వైభవంగా జరుపుకున్నారు. స్థానిక సత్యసాయి బాబా ఆలయంలో ఉదయం అభిషేకం, ప్రత్యేక పూజలు, నగర సంకీర్తణ, సత్యసాయి వ్రతము ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు, నిరుపేదలకు అన్నదాన కార్య క్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో సత్యసాయి సేవాసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

కంపు కొడుతున్న కమలాపురం

– మురుగు నీరు ఇళ్లలోకి.. లేకపోతే కుళాయిల్లోకి..

కమలాపురం, నవంబరు 23, ప్రభాతవార్త:

కమలాపురం నగర పంచాయతీ పరిధిలో 14వ వార్డులో రాంగనర్ కాలనీ లో మురుగునీరు ఇళ్లలోకి చేరుతోంది. వారం రోజులుగా ఇదే దుస్థితి ఉన్నా పట్టించుకునే నాథుడే లేరంటూ స్థానిక మహిళలు రోధిస్తున్నారు. ఇళ్లలోకి మురుగునీరు చేరడంతో వంట కూడా చేసు కోలేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు రామచంద్రాపురం సమీపంలోని కొత్తపల్లె గ్రామానికి చెందిన మహిళలు కలుషిత నీరు తాగి మేము చచ్చిపోవాలా అంటూ ఆగ్రహం వ్యక్త చేస్తున్నారు. తాగునీటిలో చేపల పొలుసు, కోడి ఈకలు వస్తూ దుర్గంధం వెదజల్లుతూ నీరు వస్తోందని మండిపడ్డారు. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇం త జరుగుతున్నా సంబంధిత అధికారులు చుట్టపుచూపు కూడా చూడడం లేదని ప్రజలు వాపోతున్నారు.

జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయండి

బి.కొత్తకోట నవంబర్ 23, ప్రభాతవార్త

రాష్ట్రంలోని జగన్ సర్కార్, కేంద్రం లోని మోదీ సర్కార్‌లు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరా టాలకు సిద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులు పిలుపు నిచ్చారు. బుధవారం ఆ పార్టీ నియోజకవర్గపు కార్యవర్గ సమావేశం స్థానిక ఫంక్షన్ హాల్ లో సీనియర్ నాయకులు ఎస్. బషీర్ ఖాన్ అధ్యక్షతన జరిగింది. సమావేశా నికి హాజరైన పి.ఎల్. నరసింహులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎమ్. సాంబశివ మాట్లాడుతూబీ రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని అన్నారు. రాష్ట్రంలో నియంత పరిపాలన జరుగుతున్నదని, ప్రభుత్వ తప్పులను ప్రశ్నించే వారిపై కక్ష సాధింపు చర్యలు చేస్తు న్నారని మండిపడ్డారు. ప్రజా వ్యతిరేక, కార్పొ రేట్ అనుకూల విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైనా, జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల పైన పోరాటాల రూపకల్పన చేయడం కోసం, డిసెంబర్ 7వ తేదీన సిపిఐ అన్నమయ్య జిల్లా జనరల్ బాడీ సమావేశం, రాయచోటి నందు జరుగుతుందని ఈ సమా వేశాన్ని కార్మికులందరు పాల్గొని జయప్రదం చేయా లని కోరారు. సమావేశంలో సిపిఐ తంబల్లపల్లి నియోజక వర్గ కార్యదర్శి ఎస్.మనో హర్ రెడ్డి, మండల కార్యదర్శి ఎస్. సలీం భాష,కార్యవర్గ సభ్యులు బి.వేణుగోపాల్ రెడ్డి ఎం.అష్రఫ్‌అలీ, ఎస్. తంబయ్య శెట్టి, ఎస్.జవహర్ బాబు, గంగులప్ప, హెచ్. షమీవుల్లా పాల్గొన్నారు.

ఆరాధ్య దైవం శ్రీసత్య సాయిబాబా

బి.కొత్తకోట నవంబర్ 23, ప్రభాతవార్త

నేటి ఆధునిక యుగంలో సైతం కుల మతాలకతీతంగా నిత్యం సేవలందించిన కనిపించని ఆరాధ్య దైవం శ్రీ సత్య సాయిబాబా అని సత్యసాయి సేవా సమితి కన్వీ నర్ శేఖరాచారి కొనియాడారు. బుధవారం సాయిబాబా మందిరంలో ఆయన 97వ జన్మదిన వేడుకలు విద్యార్థులు, ప్రజలు, భక్తుల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సత్యసాయిబాబా జన్మదిన సందర్భంగా భారీ కేక్ కట్ చేసి భక్తులకు పంచిపెట్టారు. అనంతరం విద్యార్థులకు రాత పరీక్షలు నిర్వహించి వారికి శేఖరా చారి సర్టిఫికెట్లు, పట్టణ ప్రముఖ వైద్యులు వివి రెడ్డి, షాను, రిటైర్డ్ లెక్చరర్ గౌరీశంకర్, నవత నారాయణ బహుమతులు అందజేశారు. కార్యక్రమం లో సత్య సాయి సేవా సమితి యూత్ కన్వీనర్ వెంకటేష్, సభ్యులు గోపీనాథ్, నారాయణ చారి, బాలాజీ, నక్క మహేష్ పాల్గొన్నారు.

వయోవృద్ధుల పోషణ పిల్లలదే

కడప లీగల్, నవంబరు 23, ప్రభాతవార్త:

తల్లిదండ్రులు మరియు వయో వృద్ధుల పోషణ వారి పిల్లలదే అని సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత అన్నారు. ఈ సందర్భంగా ఆమె బుధవారం నగరంలోని ఆజాద్ నగర్‌లో ఉన్న బృందా వృద్ధాశ్రమాన్ని తనిఖీ చేసి సీనియర్ సిటిజన్ యాక్ట్ గురించి వివరించారు. సీనియర్ సిటిజన్ టోల్‌ఫ్రీ నెంబరు 14567పై అవగాహన కల్పించారు. నల్సా పథకం 2016 గురించి ఆమె తెలిపారు. తల్లి దండ్రుల పట్ల నిర్లక్ష్య దోరణి విడనాడాలని వారి పట్ల ప్రేమానురాగాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఓల్డేజ్‌హోం నిర్వాహకులు సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

ఉన్నతపాఠశాలకు మైక్‌సెట్ వితరణ

కడప నవంబర్ 23, ప్రభాతవార్త

నగరపాలక ఉన్నత పాఠశాల (మెయిన్) కు మైక్‌సెట్ అందజేసినట్లు వెంకట రామరాజసు, జ్యోతిలక్ష్మి దంపతులు తెలిపారు. బుధవారం వారు వీటిని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు నాగమణికి అందజేశారు. అనం తరం మాట్లాడుతూ పాఠశాలకు మైక్‌సెట్ అవసరాన్ని గుర్తించి ప్రధానోపాధ్యాయురాలి అభ్యర్థన మేరకు మైక్‌సెట్ అందజేశామని తెలిపారు. తమ కుమారుడు చరణ్‌కుమార్ హాంగ్‌కాంగ్‌లో మంచి ఉద్యోగం సాధించిన శుభసందర్భంగా వీటిని అందజేశామన్నారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఈశ్రమ భీమాపథకంకు నమోదు చేసుకోండి

కురబలకోట, నవంబర్ 23, ప్రభాతవార్త:

ఈ-శ్రమ భీమా పథకం కోసం సచివాలయాల్లో నమోదు చేయించుకోవాలని ఎంపిడిఓ దిలీప్‌కుమార్ తెలిపారు. ప్రధాన మంత్రి కార్మిక, కర్షక భీమాపథకం నమోదు చేసుకునేందుకు రుసుం చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. 16నుంచి 59ఏళ్ళులోపు ఉన్నవారు ఈ పథకంకు అర్హులన్నారు. ఈ పథకం కింద నమోదు చేసుకొన్న వారు ప్రమాదవశాత్త అంగవైకల్యం జరిగితే రూ.లక్ష, మృతి చెందితే రూ.2లక్షలు నామినీకి ఆర్థిక సాయం అందజేస్తారన్నారు. ఈ పథకం ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజనా కింద కేంద్ర ప్రభుత్వం భీమా చెల్లిస్తుందని తెలిపారు. ఈపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే జరిమానా

కురబలకోట, నవంబర్ 23, ప్రభాతవార్త :

రోజు రోజుకు పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ముదివేడు ఎస్ఐ సుకుమార్ అన్నారు. వాహన దారు లు డ్రైవింగ్ లైసెన్స్, రికార్డులు, హెల్మెట్స్ తప్పనిసరిగా ఉంచుకోవా లన్నారు. నిబందనలు అతిక్రమించిన వారికి జరిమానాలు చెల్లించక తప్పదన్నారు. అంగళ్ళు బస్టాండులో ద్విచక్రవాహన దారులకు జరిమానాలు విధించారు. కార్య క్రమంలో ముదివేడు ఏఎస్ఐ గజేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

వాల్మీకిపురం, నవంబరు 23 ప్రభాతవార్త

ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వాల్మీకి పురం ప్రభుత్వాసుపత్రి వైద్యులను ఆదేశిం చారు. బుధవారం ఆసుపత్రిలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బంది విధులకు సక్రమంగా హాజరవు తున్నారాలేదా పరిశీలించారు. వైద్యసేవలు అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఫార్మసిస్టు పోస్టు ఖాళీగా ఉండటంతో తక్షణం డీసీహెచ్ఎస్‌తో ఫోన్ ద్వారా సంప్రదించి వెంటనే భర్తీచేసి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కోరారు. నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు సోనీ,శ్రీలక్ష్మి, లేఖ్య, హర్షిత, సనా ఆయేషా, గురుస్వామి, క్రాంతికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రిన్సిపల్‌పై చర్యలు చేపట్టాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 23, ప్రభాతవార్త:

బి.మఠం మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సి పల్‌ను సస్పెండ్ చేయాలని రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ఎస్‌యూ ఆధ్వర్యంలో కడప నగరంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ కడప జిల్లా బి.మఠం మండల కేంద్రంలోని అంబేద్కర్ గురుకుల కళ

పంట నమోదు ధృవీకరణ పత్రాలు పంపిణీ

వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య

బద్వేలు రూరల్, నవంబరు 23 ప్రభాతవార్త :

బద్వేలు ఆర్బీకే పరిధిలోని పలు గ్రామాలలో వ్యవసాయ అధికారి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పంట నమోదు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేయడం జరిగిందని వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేలు పరిధిలోని అగ్రహారం, లక్ష్మీపాలెం పలు గ్రామాలలో పంట నమోదు ధృవీకరణ పత్రాలను పంపిణీ చేశామన్నారు. ఈ పత్రాల వలన రైతులకు కలిగే ఉపయోగాలను రైతులకు వివరించినట్లు తెలిపారు. ప్రతి రోజూ వర్షాలు పడుతున్న కారణంగా పంటల మీద నిఘా ఉంచి అప్రమత్తంగా ఉండాలని పలువురికి సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

దస్తగిరి స్వామి జెండా పండగలో భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, నవంబరు 23, ప్రభాతవార్త:

జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులోని డొంకవీధిలో దస్తగిరి స్వామి జెండా పండగ సందర్భంగా స్వామి వారిని జమ్మలమడుగు ఇన్ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, రాయల్ కిరణ్, తులసిరెడ్డి, కొమెర్ల ఖాదర్‌మోదీన్, జాకీర్, ఉస్మాన్, షాప్, సెక్సా, గౌస్ మోదీన్, హనుమంతు నాయక్, లక్ష్మీ నారాయణ, సురేంద్రనాథ్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శంకర్, బాషా, గైబుసా, కృష్ణ, పిలీప్,హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీలో గెస్ట్ లెక్చర్

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 23, ప్రభాతవార్త:

సాయిరాజేశ్వరి ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీ రింగ్ కళాశాలలో బుధవారం ఎస్ఐటీ వరంగల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.గాండే అరుణ్‌కు మార్‌తో 2వ బీటెక్ ఈసీఈ విద్యార్థులకు మైక్రోవేవ్ లా వాయిస్ ఆంప్లిఫైడ్స్ బేసిక్స్ అండ్ డిజైన్ మేథాలజీ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ ఇప్పించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. గెస్ట్ లెక్చర్‌లో భాగంగా డా.అరుణ్ కుమార్ లా వాయిస్ ఆంప్లీఫైడ్‌ను ఎలా డిజైన్ చేయాలి వీటి అప్లికేషన్‌లను శాటిలైట్ టెలిమెట్రి, రాడాసిస్టిమ్స్, మొబైల్ పోన్స్ ఇండియన్ శాటిలైట్ రిసివర్స్‌లలో ఎలా ఉపయోగపడతాయోననే విషయాలు వివరించారు. ఈసీఈ హెచ్ఓడీ డా.శివ మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యా రంగం కేవలం బేసిక్స్ మాత్రమే కాకుండా డిజైన్ లెవెల్‌కు వెళ్లేలా ఎదగాలన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులకు గెస్ట్ లెక్చర్‌లు చాలా ఉపయోగడపతాయన్నారు. ఇందులో ఈసీఈ విభాగపు అధ్యాపకులు పాల్గొన్నారు.

దీక్షా కేంద్రం కోసం దాల్మియా భారత్ ఫౌండేషన్ ఒప్పందం

- ఏపీలోని కడపలో నైపుణ్య శిక్షణ కేంద్రం
- ఏటా 360 మంది యువతకు జీవనోపాధి

జమ్మలమడుగు, నవంబరు 23, ప్రభాతవార్త:

దాల్మియా భారత్ లిమిటెడ్ సీఎస్ఆర్ విభాగమైన దాల్మియా భారత్ ఫౌండేషన్ తన కొత్త దాల్మియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ అండ్ స్కిల్‌ను ఏర్పాటు చేయడానికి ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో ఎంఒయూతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎంఒయూపై ఏపీఎస్ఎస్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ డా.సత్య నారాయణ, దాల్మియా భారత్ లిమిటెడ్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డా.అరవింద్ బోధన్‌కర్ బుధవారం సంతకాలు చేశారు. ఈ ఒప్పందం భారతదేశం తరువాత తరం వర్క్ ఫోర్స్ పట్ల దాని నిబద్ధతను డీబీఎఫ్ మరింత బలోపేతం చేస్తుంది. కడప దీక్ష కేంద్రం 360 మంది ట్రైనీల ప్రారంభ వార్షిక శిక్షణ సామర్థ్యంతో నిర్మాణ సంబంధిత నైపుణ్యాలపై ఐటీఈఎఫ్ మరియు హెల్త్ కేర్ సెక్టార్‌లో యువతకు శిక్షణ ఇస్తుంది. దీక్షా కేంద్రం ఏపీలోని వైఎస్ఆర్ కడప జిల్లా జమ్మలమడుగులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉంటుంది. దాల్మియా భారత్ లిమిటెడ్ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ డా.అరవింద్ బోధన్‌కర్ మాట్లాడుతూ దాల్మియా భారత్‌లో మేము భారతదేశం యొక్క స్వావలంభన ధార్మికతను వాస్తవంగా మార్చడానికి వేగవంతమైన మార్గంలో ఉన్నామన్నారు. సహకార ప్రయత్నాల ద్వారా మేము కేవలం ఏపీలో మాత్రమేకాకుండా దేశ వ్యాప్తంగా సాఆజిక ఆర్థిక మరియు పర్యావరణ పురోగతిని సాధింగలమని భారతదేశాన్ని నిజమైన ఆత్మనిర్భర్‌గా మార్చగలమని మేము విశ్వసిస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో యువత ప్రయోజనం కోసం పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఇది అనుకూలించబడుతుందన్నారు. నాణ్యమైన, నైపుణ్య శిక్షణలను అందించడానికి దీక్ష సెంటర్‌లో ముందస్తు అర్హత మరియు వృత్తిపరమైన శిక్షకులు ఉంటారు. ట్రైనీ మరియు ట్రైనర్ మాడ్యుల్స్ నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం రూపొందించడుతుందన్నారు. పారిశ్రామిక నిపుణులతో శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగం చూపడంతో పాటు సర్టిఫికెట్లు ఇస్తామన్నారు.

వైకాపాది రైతు వ్యతిరేక ప్రభుత్వం

వేంపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త :

వైకాపాది రైతు వ్యతిరేక ప్రభుత్వమని, వ్యవసాయ రుణాల సున్నావడ్డీ పథకానికి సున్నం పెట్టిందని, పావలా వడ్డీ పథకానికి పాడె కట్టిందని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే సున్నావడ్డీ, పావలావడ్డీ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. బ్యాంకుల్లో వ్యవసాయ రుణాలు తీసుకుని ఏడాదిలోపు చెల్లించిన రైతుకు రూ.లక్ష వరకు సున్నావడ్డీ పథకం, రూ.మూడులక్షల వరకు పావలావడ్డీ పథకం అమలయ్యేవన్నారు. దీంతో రైతులు ఎంతో ప్రయోజనం పొందాన్నారు. జగన్ ప్రభుత్వం పావలావడ్డీ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసిందన్నారు. సున్నావడ్డీ పథకాన్ని లక్ష రూపాయలలోపు రుణాలు తీసుకున్న రైతులకు మాత్రమే వర్తింప చేస్తోందన్నారు. ఆపైన రుణం తీసుకన్న వారికి సున్నావడ్డీ పథకం వర్తించడం లేదన్నారు. అలాగే ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వం ఏపీకి ఇవ్వాల్సింది కొండంత కాగా.. ఎనిమిదిన్నరేళ్లుగా ఇచ్చింది గోరంత అని తులసిరెడ్డి అన్నారు. ప్రత్యేక హోదాను అమలు చేయలేదన్నారు.

శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెంపుకే సైన్స్‌ఫేర్

రామాపురం.నవంబర్ 23 ప్రభాతవార్త

విద్యార్థులలో శాస్త్ర, సాంకేతిక విజ్ఞాపరిజ్ఞానం పెంపొందించడానికి సైన్స్‌ఫేర్ ఎంతో ఉపయోగపడుతుందని కొండవాండ్లపల్లె ప్రధానోపాధ్యాయుడు సామీర్ బాష అన్నారు. కొండవాండ్లపల్లె జిల్ల పరిషత్ హై స్కూల్‌లో బుదవారం 3 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు సైన్స్‌ఫేర్‌లో భాగంగా తమ ప్రదర్శనలను విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ ప్రదర్శనను సందర్శించి అందులో ఐదుగురిని మండల స్థాయికి ఎంపిక చేయడం జరిగిందన్నారు. మొదటిగా పర్యావరణ వాతావరణ మార్పులు 10వ తరగతికి చెందిన అశోక్‌కుమార్, రెండవ ఎంపికగా 10వ తరగతికి చెందిన వంశీ కాలుష్యం, రహదారులు, మూడవ ఎంపిక అడువులు వాటి ఆవశ్యకత సాయి భువనేశ్వరి 9వ తరగతి, నాలుగు ఎంపిక ఎకోఫ్రెండ్లీ హౌస్ 8వ తరగతికి చెందిన వెంకటేశ్వర్లు, 5వ ఎంపిక వైద్యఆరోగ్య పరిశరాల పరిశుభ్రత 8వ తరగతికి చెందిన శివమణి, ఇలియాజ్‌లు ఎంపికయ్యారు. ఈ ఎంపికలు తనతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డి.పి.కె.రెడ్డి, పి.వి.ఆర్.రాజు, పిచ్చిరెడ్డి, రామానుజన్, బిఎస్ఆర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సిబ్బంది రైతులుకు అందుబాటులో ఉండాలి

రామాపురం.నవంబర్ 23 ప్రభాతవార్త

ఖరీఫ్, రబీ సీజన్‌లో రైతులు సాగుచేసిన పంటలను వ్యవసాయ సిబ్బంది అందుబాటులో ఉండి రైతులుకు సహాయ సహకారాలు అందించాలని సచివాలయ సిబ్బందికి ఏవో నాగమణి సూచించారు. మండలంలోని గువ్వల చెరువు గోపగుడిపల్లె, సూర్యనారాయణపురం, రైతు భరోసా కేంద్రాలను ఆమె బుదవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాలలో ఉండే కెఎస్‌వో మిషన్ తీరును సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దయానందరెడ్డి, అశోక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

గృహ లబ్ధిదారులకు ఓటీఎస్ వరం

గాలివీడు.నవంబర్ 23 ప్రభాతవార్త

ఇళ్ల లబ్ధిదారులకు ఓటిఎస్ ఒక వరమని మండల ఉపాధ్యాక్షుడు యధుబూషణ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జగనన్న సంపూర్ణ గృహ హక్కు పథకం పట్టాలను ఉపాధ్యాక్షులు లబ్ధిదారులకు అందజేశారు. బుదవారం గాలివీడు 1, 2,3 సచివాలయం పరిధిలోని గాలవీడు 1 గ్రామ పంచాయతీ కార్యాలయంలో అర్హులకు ఓటిఎస్ పథకం కింద 130 మంది ఇళ్ల పట్టాలను మంజూరు చేయగా వాటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ గృహ పథకం వలన కలిగే లాభాలు వివరించారు. ఈ పత్రాలు ద్వారా అత్యవసర పరిస్థితులలో కాని ఇంటి అవసరాలకు బ్యాంక్ రుణాలు కూడా పొందవచ్చన్నారు. ప్రతి ఒక్క లబ్దిదారుడు ఓటిఎస్ చేసుకుని సంపూర్ణ హక్కుదారులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శులు సురేస్‌కుమార్, రాధికార రెడ్డి, శివానాయక్, సిబ్బంది, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌తో శాస్త్రీయ దృక్పదం పెంచుకోవచ్చు

లక్కిరెడ్డిపల్లె.నవంబర్ 23 ప్రభాతవార్త

సైన్స్ ఎగ్జిబిషన్‌తో శాస్త్రీయ దృక్పదం పెంచుకోవచ్చని ఏపి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రేఖ పేర్కొన్నారు. బుదవారం ఏపి మోడల్ స్కూల్‌లో 50 అంశాలపై 51 గ్రూప్‌లు ప్రదర్శనలు నిర్వహించారు. ఈ ఎగ్జిబిషన్‌లో 5 మంది విద్యార్థులు మండల స్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సైన్స్ పరిజ్ఞానంతో ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదుగుతున్నారని విద్యార్థి దశనుంచి శాస్త్రవేత్తగా ఎదగాలని ఒక దృక్పదాన్ని అలవరుచుకోవాలన్నారు. విద్యార్థి దశనుంచి శాస్త్రవేత్త కావాలని దృక్పదంతో ముందుకు వెళ్లాలన్నారు. మంచి ప్రధర్శన చేసిన విద్యార్థులను అభినందించారు. ఎంపికయిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రాజకుమార్, విజయ, అద్యాపకులు జఖ్రుత్‌బేగం, ఆసీఫా బేగం, శ్రీనివాసులు, శ్రీకళ, మురళీ, నాయక్, అరుణకుమారి, భారతి, ప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌తో విద్యార్థులకు వికాసం

రాయచోటి టౌన్.నవంబర్ 23 ప్రభాతవార్త

సైన్స్ ఎగ్జిబిషన్ ద్వారా విద్యార్థులలో వికాసం, వినోదం, అభిరుచి పెంపొందుతుందని జిల్లా పరిషత్ ఉర్దూ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటశివారెడ్డి అన్నారు. రాయచోటి పట్టణం మార్కెట్ ఉర్దూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుదవారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పర్యావరణ అనుకూల పరిస్థితులు, ఆరోగ్యం మరియు పరిశుభ్రత సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్, పర్యావరణ, వాతావరణ మార్పులు, గణిత నమూనాలు, తదితర అంశాలపై ఎగ్జిబిషన్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఎగ్జిబిషన్‌లో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారు తయారు చేసిన ప్రాజెక్ట్‌లను ప్రదర్శించడం జరిగిందన్నారు. పాఠశాల విద్యాశాఖా కమీషనర్ సురేష్‌కుమార్, జిల్లా విద్యాశాఖాధికారి రాఘవరెడ్డి ఆదేశాల మేరకు ఈ సైన్స ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసినట్లు ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

పులివెందుల, నవంబరు 23, ప్రభాతవార్త :

వాహనం నడిపే ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలని పులివెందుల ఆర్టీసీ డీఎం ఉమామహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం పులివెందులలోని మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, బస్సు పాసు దరఖాస్తు చేసుకునే విధానం గురించి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు వాహనాలకు సంబంధించిన రికార్డులు, లైసెన్సులు కలిగి ఉంటేనే వాహనాలు నడపాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపల్ సువిధ, పీఆర్వో బాలనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రికి సిరంజీలు పంపిణీ

-లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం అన్న వైద్యసిబ్బంది

సంబేపల్లె.నవంబర్ 23 ప్రభాతవార్త

లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వారి ఆధ్వర్యంలో సెవెన్ హిల్స్ మెడికల్ స్టోర్ అధినేత బాగినేని వినోద్‌కుమార్ ఆర్థిక సౌజన్యంతో బుదవారం మండల ప్రభుత్వ ఆసుపత్రికి 500 డిస్పోజల్ సిరెంజ్‌లను అందజేసినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు షేక్ మహమ్మద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో వాతావరణం చల్లగా ఉందని మండల వ్యాప్తంగా జ్వరాలు వ్యాపించి ఉన్నాయని ఆసుపత్రికి వెళ్లి చూపించుకునే రోగులకు సంబేపల్లె ఆరోగ్య కేంద్రంలో రోగులుకు సిరంజ్‌లు కొరత ఉందని గుర్తించి బాగినేని వినోద్‌కుమార్ ఆ ప్రభుత్వ ఆసుపత్రికి సిరంజ్‌లు అందజేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో కూడా మా లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో దాతల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే మరెన్నో కార్యక్రమాలు చేయడానికి మా వంతు కృషి చేస్తామన్నారు. డా.సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి వారి సేవలు అభినందనీయమని మీ సేవలను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా జ్వరాలు విస్తరించి ఉన్నాయని ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దాతకు ఆసుపత్రి వైద్య సిబ్బంది దన్యవాదాలు తెలియజేశారు. దాత వినోద్‌కుమార్ మాట్లాడుతూ మా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయాలనే ఉద్దేశ్యంతోనే ఈరోజు సంబేపల్లె ఆసుపత్రికి సిరంజ్‌లు అందజేయడం చాలా సంతోషంగాఉందన్నారు.కార్యక్రమంలో లయన్స్ ఉపాద్యక్షులు హరిచంద్ర, లయన్ ఉప్పు వెంకటచలపతి, వైద్య సిబ్బంది, డా.భగవద్గీత, సూపర్‌వైజర్, సదాశివరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ బడిశెట్టి దేవేంద్ర, ఏఎన్ఎంలు కవిత, రాజేశ్వరి పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థి ఒక శాస్త్రసవేత్తగా ఎదగాలి

చిట్వేలి, నవంబరు 23 ప్రభాతవార్త

ప్రతి విద్యార్థి ఒక శాస్త్రవేత్తగా ఎదగాలని ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి పేర్కొన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు మంగళ, బుధవారాల్లో చిట్వేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, పాఠశాల స్థాయి విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన 6-10 తరగతుల విద్యార్థులకు నిర్వహించారు. విద్యాశాఖ సూచించిన 5 అంశాలైన ఈకో ఫ్రెండ్లీ మెటీరియల్, సాఫ్ట్‌వేర్ అండ్ యాప్స్, ఎన్విరాన్మెంటల్ అండ్ క్లైమేట్ చేంజ్, ఆరోగ్యం - పరిశుభ్రత, గణిత నమూనాలు విభాగాల్లో బాల శాస్త్రవేత్తలు 100కి పైగా నమూనాలను ప్రదర్శించారు. సైన్స్‌కు సంబంధించిన బొమ్మలను రంగులతో రంగవల్లులుగా ప్రదర్శించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాన ఉపాధ్యాయులు కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువును శాస్త్రీయ రూపంలో చదవడం అలవర్చుకుని ముందుకెళ్లాలన్నారు. సోలార్ సిస్టం, వాతావరణం మార్పును గుర్తించడం, డ్రిప్ ఇరిగేషన్, ఎయిర్ పొల్యూషన్, వాటర్ పొల్యూషన్, పైథాగర సిద్ధాంతం, సులభంగా కూడికలు, సంఖ్యలు వాటి వర్గాలు, ఓజోన్ పొర - రక్షణ, హాలోగ్రామ్, సింపుల్ ప్రొజెక్టర్, మూత్రపిండాలు, తదితర వాటిని విద్యార్థులు ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. పాఠశాల స్థాయిలో ఉత్తములుగా ఎంపికైన వాటిని మండల స్థాయికి పంపడం జరుగుతుందని కృష్ణమూర్తి పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్యాకింగ్ ఆహార పదార్థాలకు మార్కెట్‌లో డిమాండ్

జిల్లా నాబార్డు అధికారి విజయవిహారి

రాజంపేట అర్బన్, నవంబరు 23 ప్రభాతవార్త

బహిరంగ మార్కెట్‌లో ప్యాకింగ్ ఆహార పదార్థాలకు మంచి డిమాండ్ ఉందని జిల్లా నాబార్డు అధికారి విజయ విహారి పేర్కొన్నారు. బుధవారం పోలి గ్రామంలో నాబార్డు ఆర్థిక సహాయంతో శ్రీలిఖి సంస్థ ఫుడ్ ప్రాససింగ్ యూనిట్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులను నాబార్డు అధికారి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాది కల్పించేందుకు నాబార్డు ఎప్పుడూ ముందుంటుందన్నారు. డిమాండ్ ఉన్న యూనిట్‌లను ఏర్పాటు చేసినట్లయితే ఉపాది కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. సంస్థ సెక్రటరి మాధవి మాట్లాడుతూ 90 మంది స్వయం సహాయక మహిళలకు శిక్షణ ఇవ్వనున్నామని పేర్కొన్నారు. రాజంపేట కెనరాబ్యాంకు మేనేజర్ శివశంకర్ మాట్లాడుతూ శిక్షణ పొందిన తర్వాత యూనిట్‌ను ఏర్పాటు చేసి సంపాదన మెరుగుపరుచుకునేందుకు తమ బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తుందన్నారు. రాజంపేట మార్కెట్‌కమి టి వైస్ ఛైర్మన్ పోలి వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ మహిళలు యూనిటి ఏర్పాటు చేసుకొంటే స్థలం కేటాయించేందుకు సిద్ధమన్నారు. కార్యక్రమంలో శ్రీలిఖి సంస్థ ఛైర్మన్ గాలా సుబ్రమణ్యంరెడ్డి, పోలి శివరామిరెడ్డి, పోలి మురళి, శ్రీనివాస్, ద్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బలిజల ఐక్య వేదికతోనే విజయాన్ని సాధిస్తాం

రైల్వేకోడూరు, నవంబరు 23 ప్రభాతవార్త

బలిజల ఐక్యవేదికలోనే విజయదుందుబి మోగించి రాబోయే ఎన్నికల్లో బలిజల సత్తా చూపిస్తామని ఐక్యవేదిక నాయకులు అన్నారు. బుధవారం మండలంలోని విజయ కన్వెన్షన్ హాలులో బలిజల ఐక్యవేదిక, సమపంక్తి భోజనం(వన భోజనం) కార్యక్రమాన్ని నియోజకవర్గ 5 మండలాల నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా కాపు సంఘ ముఖ్యులు మాట్లాడుతూ తామెప్పుడూ ఒకే తాటిపై ఉంటూ సర్వహక్కులను సంపాదించు కొంటామని, మోచేతి నీళ్లు తాగకుండా స్వతంత్రంగా తమ శక్తియుక్తులను చూపిస్తామన్నారు. కార్యక్రమంలో అన్నదాత గుడిపాటి చెంద్రాయుడు, మాజీ కేంద్రమంత్రి సాయిప్రతాప్ అల్లుడు సాయిలోకేష్, మామ పివిఎస్ మూర్తి, టి.నాగేంద్ర, ఎం.నాగేంద్ర, రమేష్, మణి, రమణతో పాటు నియోజకవర్గానికి చెందిన కాపు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి ఆటో బోల్తా

- ముగ్గురికి తీవ్ర గాయాలు

కమలాపురం, నవంబరు 23, ప్రభాతవార్త:

కమలాపురం-వల్లూరు మార్గమధ్యలో తప్పెట్ల వంతెన వద్ద ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఆటో కడప నుంచి కమలాపురం వస్తుండగా ఘటన జరగగా ఆ సమయంలో కడప వైపు వెళ్తున్న టీడీపీ యువ నాయకుడు పుత్తా లక్ష్మిరెడ్డి మానవత్వం చాటుకున్నారు. వారిని దగ్గరుండి 108 వాహనంలో కడప రిమ్స్‌కు తరలించి బాధితులకు ధైర్యం చెప్పి పంపించారు.

కోడూరులో భారీ వర్షం

రైల్వేకోడూరు, నవంబరు 23 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలో గత 2 రోజులుగా కురిసిన భారీ వర్షానికి పట్టణంలో వీధిరోడ్లు పూర్తి స్థాయిలో జలమయమయ్యాయి. ముఖ్యంగా మంగళవారం, బుధవారం ఎడతెరపలేని వర్షం కురవడంతో ప్రధాన వీధులతో పాటు ప్రధాన రహదారి కూడ పూర్తి స్థాయిలో జలమయమయ్యాయి. ముఖ్యంగా రోడ్లపై వెళుతున్న పాదచారులకు ద్విచక్ర వాహనదారులకు ఎన్నో ఇక్కట్లకు గురయ్యారు. అదేవిధంగా బుధవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షానికి భారీఎత్తున రోడ్లపై మోకాటి లోతు నీరు ప్రవహించింది.

రక్తదానం పట్ల అవగాహన కలిగి ఉండాలి

వేంపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త :

విద్యార్థిని, విద్యార్థులు రక్తదానం పట్ల అవగాహన కలిగి ఉండాలని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆంజనేయులు అన్నారు. అడిషనల్ డీఎంహెచ్‌వో ఆదేశాల మేరకు బుధవారం కళాశాలలో వైద్య సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ సంధ్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏహెచ్‌వో జగదీష్ మాట్లాడుతూ 16 నుండి 29ఏళ్ల మధ్య వయసు చాలా ప్రాముఖ్యమైందని, విలువైనదన్నారు. ఈ దశను కాపాడుకోవడంలో మన వైఖరి, అలవాట్లు ప్రభావాన్ని చూపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, రెండో యూనిట్ కోఆర్డినేటరు మల్లేశ్వరమ్మ, ప్రోగ్రాం ఆఫీసర్ శైలజ, విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సైన్స్ పట్ల విద్యార్థులు మక్కువ పెంచుకోవాలి

వేంపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త :

ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల మక్కువ పెంచుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ హబీబుల్లా అన్నారు. బుధవారం వేంపల్లెలోని జిల్లా పరిషత్ బాలుర ఉర్దూ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేశారు. విద్యార్థులు మేధోశక్తితో పలు ప్రాజెక్టులకు సంబంధించి వాటి ఉపయోగాలను తోటి విద్యార్థులకు తెలిపారు. ఇలాంటి సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలు విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ డాక్టర్ ఎస్ఎఫ్ బాషా, ఛైర్మన్ రహంతుల్లా, హెచ్ఎంలు ఖాజాపర్వీన్, విజయకుమారి, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ మహాసభలను విజయవంతం చేయండి

వేంపల్లె, నవంబరు 23, ప్రభాతవార్త :

రాజమండ్